## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి





# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd


## గెలిస్తే..సరేసరి..లేకుంటే ట్యాంపరింగా?





Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 333 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- బుధవారం 27 నవంబర్ 2024


# నాలుగు రాష్ట్రాల్లో త్వరలో రాజ్యసభ ఉప ఎన్నికలు




**న్యూఢిల్లీ,నవంబర్ 26 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ సహా నాలుగు రాష్ట్రాల్లో త్వరలో రాజ్యసభ ఉప ఎన్నికలు జరగనున్నాయి. ఏపీ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, హర్యాణా రాష్ట్రాల్లో ఖాళీ అయిన ఆరు స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎన్నికల సంఘం మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. ఈసీ రిలీజ్ చేసిన షెడ్యూల్ ప్రకారం.. డిసెంబర్ 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. డిసెంబర్ 10ని నామినేషన్లకు చివరి తేదీగా నిర్ణయించారు. డిసెంబర్ 11న నామినేషన్ల పరిశీలన, 13వ తేదీ నామినేషన్ల ఉపసంహరణకు చివరి గడువు. డిసెంబర్ 20వ తేదీన పోలింగ్ ఉంటుంది. అదే రోజు సాయంత్రం కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు వెల్లడిస్తారు. కాగా, ఏపీలో మోపిదేవి వెంకటరమణా రావు, బీదమస్తాన్‌రావు, ఆర్.కృష్ణయ్య రాజీనామాలతో మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీ అయిన విషయం తెలిసిందే.




- కులగణనతోనే ఆర్థిక, సామాజిక న్యాయం
- రాహుల్ మాట మేరకు తెలంగాణలో విజయవంతం
- ఏఐసిసి సంవిధాన్ రక్షణ అభియాన్ కార్యక్రమంలో సిఎం రేవంత్

# ఇచ్చిన మాట ప్రకారం కులగణన

**న్యూఢిల్లీ,నవంబర్26(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో ఇచ్చిన మాట ప్రకారం కుల గణన చేపడుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సంవిధాన్ రక్షణ అభి యాన్ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు, దళితులకు, ఆదివాసులకు భూ చట్టాలు తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. భారత్ జోడో యాత్ర పేరిట రాహుల్ గాంధీ అన్ని వర్గాల ప్రజలను కలుస్తూ వారి ఇబ్బందులు తెలుసుకున్నారని అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో రిజర్వేషన్లు అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని కాపాడేందుకు గాంధీ పరివార్ ఉందని.. రాహుల్ గాంధీకి అండగా తాము ఉన్నామని వ్యాఖ్యానించారు. రైతుల తరఫున నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ అందోళన చేశారని.. అందుకే కేంద్రం నల్ల చట్టాలను వెనక్కి తీసుకుందని వివరించారు. తెలంగాణ సర్కార్ ప్రతిష్ఠాత్మకంగా కులగణన చేపట్టింది. కొన్ని చోట్ల ఇప్పటికే ప్రజల నుండి వివరాలు నమోదు చేసుకుంది.

వివరాలు 2లో

## జర్నలిస్టులకు ఇల్లస్థలాల వ్యవహారం

# కాంగ్రెస్, బిఆర్ఎస్ పాలకులదే పాపం



### మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్

**హైదరాబాద్,నవంబర్ 26 (పీసీడబ్ల్యూ న్యూస్):** జేఎన్‌జే జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీకి కేటాయించిన ఇండ్ల స్థలాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పును వెలువరించడం అత్యంత బాధాకరమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈ విషయంపై మంగళవారం హైదరాబాద్‌లో బండి సంజయ్ ఓ ప్రకటన విడుదల చేశారు. అత్యున్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పును గౌరవించాల్సిందేనని స్పష్టం చేశారు. అయితే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు దక్కకపోవడానికి పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీతోపాటు ప్రస్తుత కాంగ్రెస్ పాలకులే ప్రధాన కారణమని విమర్శించారు. 7 ఏళ్ల క్రితం పుస్తెలు తాకట్టు పెట్టి, అప్పు చేసి ఒక్కో జర్నలిస్టు రూ.2 లక్షల చొప్పున రూ.12 కోట్లు పోగు చేసి ప్రభుత్వానికి చెల్లించి జేఎన్‌జే హౌసింగ్ సొసైటీ పేరుతో స్థలాలు దక్కించుకున్నారని గుర్తుచేశారు. నాటి నుంచి నేటి వరకు అధికారంలో ఉన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఏదో ఒకసాకు చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు చేతికి అందించకుండా తీవ్రమైన అన్యాయం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో జర్నలిస్టుల బతుకులు మరీ దుర్భరంగా ఉన్నాయని వాపోయారు. ఇండ్ల స్థలాలడిగితే లాఠీలతో కొట్టించారని ఆక్షేపించారు. ప్రశ్నించే జర్నలిస్టులను వారి వృత్తిలో కొనసాగకుండా

వివరాలు 2లో

# ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ భారీ విజయం ఖాయం

- రేవంత్ రెడ్డి సీఎం పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటిదే
- ఢిల్లీవాళ్లకు కోపం వస్తే ఆయన పదవి ఊడుతది
- మీటింగులలో కేసీఆర్‌ను తిట్టటమే సిఎం పని
- దేవుళ్ల మీద ఒట్లు, హామీలకు తూట్లు..
- ప్రజల దగ్గరకు పోతే జనాలు సీఎంను ఛీ కొట్టే పరిస్థితి
- కొడంగల్‌లో రైతులకు దగ్గరకు వెళ్లలేని పరిస్థితి రేవంత్‌ది
- నేరెళ్ల బాధితులకు న్యాయం చేశాం..
- కేసీఆర్ మాత్రమే తెలంగాణ మనిషి.
- సిరిసిల్లలో దీక్షాదివస్ సన్నాహక కార్యక్రమంలో కేటీఆర్



**సిరిసిల్ల,నవంబర్ 26 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సరే బీఆర్ఎస్ భారీ విజయం సాధించడం ఖాయమని కేటీఆర్ అన్నారు. సిరిసిల్లలో దీక్షాదివస్ సన్నాహక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రేవంత్ రెడ్డి సీఎం పదవి తుమ్మితే ఊడిపోయే ముక్కు లాంటిదేనని.. ఢిల్లీవాళ్లకు కోపం వస్తే ఆయన పదవి ఊడుతదన్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేమని.. కానీ నాలుగేళ్లు వేచి చూడాల్సిందేనన్నారు. సిరిసిల్లలో ప్రజలు ఛీ కొట్టిన సరే అధికారులను అడ్డం పెట్టుకొని ఎగురుతున్న కాంగ్రెస్ సన్నాసులను గుర్తుపెట్టుకుంటామన్నారు. మొన్న సీఎం వేములవాడకు వచ్చాడని.. నాలుగు

వివరాలు 2లో

## రోజురోజుకూ పెరుగుతున్న

# చలి తీవ్రత

- సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 9.3 డిగ్రీలుగా నమోదు



**హైదరాబాద్,నవంబర్ 26(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో రోజు రోజుకు చలి తీవ్రత పెరుగుతున్నది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 15 డిగ్రీలలోపు కనిష్ఠ రాత్రి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో చలి ఎకువగా ఉన్నదని వాతావరణ శాఖ తెలిపింది. ఇక ఉమ్మడి మెదక్ జిల్లాలోని పలుచోట్ల ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 9.3 డిగ్రీలు నమోదయింది. అదేవిధంగా న్యాల్కల్‌లో 9.6 డిగ్రీలు, గుమ్మడిదలలో 10 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత రికార్డయింది. ఇక మెదక్ జిల్లా శివ్వంపేటలో 10 డిగ్రీలు, సిద్దిపేట జిల్లా పోతిరెడ్డిపేటలో 10.2 డిగ్రీలు నమోదయింది.సోమవారం రాష్ట్రంలోనే అత్యంత కనిష్ఠ ఉష్ణోగ్రతలు

వివరాలు 2లో



ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను మర్యాదపూర్వకంగా కలిసిన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

## ప్రధాని మోదీ రాజ్యాంగాన్ని పూర్తిగా చదవలేదు : రాహుల్



**న్యూఢిల్లీ,26 (పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రధాని నరేంద్ర మోదీ కచ్చితంగా రాజ్యాంగాన్ని చదవలేదని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సంవిధాన్ రక్షక్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ రాజ్యాంగాన్ని చదవలేదన్న గ్యారెంటీ ఇవ్వగలనని అన్నారు. ఒకవేళ ఆయన ఈ పుస్తకాన్ని చదివి ఉంటే, ప్రతి రోజు ఇలాంటి పనులు చేసేవాడు కాదు అని రాహుల్ అన్నారు. సంవిధాన్ రక్షక్ అభియాన్‌లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసిందని, కులగణన అనేది సమాజానికి మెగా హెల్త్ చెకప్ లాంటిందని ఆయన అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించేది గాంధీ కుటుంబం మాత్రమే అని ఆయన పేర్కొన్నారు. మేం అంతా ఆ కుటుంబం వైపు మద్దతుగా ఉన్నామన్నారు.

# తెలంగాణలో విమానాశ్రయాల అభివృద్ధి

- త్వరగా మూడింటి అభివృద్ధికి చర్యలు
- కేంద్రమంత్రి రామ్మోహన్‌తో సిఎం చర్యలు
- త్వరగా పూర్తి చేస్తామని హామీ



**న్యూఢిల్లీ,నవంబర్ 26 (పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో విమానాశ్రయాల ఏర్పాటుకు అనుకూలమైన ప్రాంతాల గురించి కేంద్రం దృష్టికి తీసుకెళ్లామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు.. ముఖ్యంగా వరంగల్ ఎయిర్ పోర్టు పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. భూ సేకరణ ఎంత తొందరగా పూర్తయితే.. అంత త్వరగా ఎయిర్ పోర్టు నిర్మాణ పనులు చేపడతామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు. తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, ఆదిలాబాద్ ప్రాంతాల్లో ఎయిర్ పోర్టు నిర్మాణాలు చేపట్టాలని సీఎం ప్రతిపాదించారు.దిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్

వివరాలు 2లో

## రోజురోజుకూ పెరుగుతున్న చలి తీవ్రత

(మొదటి పేజీ తరువాయి)

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో రికార్డయిన విషయం తెలిసిందే. సిర్పూర్(యూ)లో రికార్డు స్థాయిలో 8.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైనట్టు అధికారులు వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో అత్యల్పంగా 8.8, ఆదిలాబాద్ జిల్లా బేలలో 9.9 డిగ్రీలు నమోదైంది. జోగులాంబ గద్వాలలో 15.1, సూర్యాపేటలో 15.6, వనపర్తిలో 15.9 డిగ్రీలుగా నమోదైంది. తూర్పు, ఈశాన్య ప్రాంతాల నుంచి రాష్ట్రం వైపు గాలులు వీస్తుండటమే చలి తీవ్రత పెరగటానికి కారణమని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా రానున్న మూడ్రోజులు చలి తీవ్రత మరింత అధికంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఆసిఫాబాద్, సంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లో 10 డిగ్రీలలోపు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మిగిలిన 27 జిల్లాల్లో 15 డిగ్రీల లోపు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. ప్రతి ఏడాది డిసెంబర్‌లో ఉష్ణోగ్రతలు తకువ స్థాయికి పడిపోతుంటాయి. ఈ ఏడాది కొన్ని జిల్లాల్లో నవంబర్‌లోనే చలి తీవ్రత విపరీతంగా పెరిగింది. పదేళ్లతో పోల్చితే ఈ నెల 23న రాత్రి నాలుగు జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు.

## రెండో దశలో ఆరు కారిడార్లతో 116.4 కి.మీ ప్లాన్

### - మెట్రో విస్తరణపై సిఎంతో చర్చించామన్న ఎన్‌విఎస్ రెడ్డి

**హైదరాబాద్,నవంబర్ 26 (పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో హైదరాబాద్ మెట్రో రైలు విజయవంతంగా నడుస్తోందని హెచ్‌ఎంఆర్‌ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి అన్నారు. మెట్రో రైలు ఏడేళ్లు పూర్తిచేసుకుందని.. ఇది నగర వాసులకే కాకుండా తెలంగాణకు గర్వకారణమని చెప్పారు.'మెట్రో రైలు మొదటి దశ నిర్మాణం సమయంలో నా దిష్టి బొమ్మలు దహనం చేశారు. అలా చేసినవాళ్లే నేడు పూలదండలతో సత్కరిస్తున్నారు. ముంబయి, చెన్నైలో భారీగా ఖర్చు చేసి మెట్రో విస్తరిస్తున్నారు. దురదృష్టవశాత్తు మన నగరంలో విస్తరణ లేకపోవడం వల్ల మూడో స్థానంలో ఉన్నాం. విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డితో సుదీర్ఘంగా చర్చించాం. మొత్తం మూడు కారిడార్లు విమానాశ్రయానికి కలిపేలా రెండో దశ ప్రతిపాదనలు సిద్ధం చేశాం. రెండో దశలో ఆరు కారిడార్లతో 116.4 కి.మీ ప్లాన్ చేశాం. ప్రస్తుతం ఐదు కారిడార్లకు డీపీఆర్‌లు సిద్ధం చేసి పంపించాం. మేడ్చల్ వైపు కారిడార్ కోసం డిమాండ్లు వస్తున్నాయి. మెట్రో రైలు కోసం కేంద్ర ప్రభుత్వం కొన్ని నిబంధనలు పెట్టింది. రెండో దశ పూర్తయితే మరింత పురోగతి సాధిస్తాం' అని ఎన్వీఎస్ రెడ్డి అన్నారు.

## పరామర్శించటానికి వెళ్తే అడ్డుకుంటారా : ఎమ్మెల్సీ కవిత

### - నియంత పోకడలకు నిదర్శనం సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,నవంబర్ 26 (పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఫుడ్ పాయిజన్‌తో మరణించిన గిరిజన పాఠశాల విద్యార్థిని శైలజ కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోవా లక్ష్మీ, అనిల్ జాదవ్‌ను అడ్డుకోవడం దురదృష్టకరమని ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగ దినోత్సవం నాడే రాజ్యాంగ హక్కులకు రేవంత్ ప్రభుత్వం తూర్పార పొడస్తోందని విమర్శించారు. నియంతృత్వ పోకడలకు రేవంత్ రెడ్డి సర్కార్ నిదర్శనమని అన్నారు. ఫుడ్ పాయిజన్‌తో మరణించిన వాంకిడి గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజ స్వగ్రామం బాదాలో పోలీసులు భారీగా మోహరించారు. శైలజ మృతదేహం ఆసిఫాబాద్ జిల్లా బాదా గ్రామానికి చేరుకున్నది. దీంతో ఆమె బంధువుల, గ్రామస్తులు అంబులెన్స్‌ను చుట్టుముట్టి నిరసన వ్యక్తం చేశారు. ఆమె డెడ్‌బాడీని అందులోని నుంచి దించకుండా అడ్డుకున్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దీంతో పోలీసులు వారందరిని అదుపులోకి తీసుకున్నారు. గ్రామాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని అడుగడుగునా మోహరించారు. గ్రామంలోకి ఇతరులు ఎవరూ రాకుండా పికెటింగ్ ఏర్పాటు చేశారు. సరైన ధృవపత్రాలు చూపిన తర్వాతే గ్రామానికి అనుమతిస్తున్నారు. మీడియాపై ఆంక్షలు విధించారు.

## ఇచ్చిన మాట ప్రకారం కులగణన

(మొదటి పేజీ తరువాయి)

మంత్రులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు క్షేత్రస్థాయిలో సర్వేను పర్యవేక్షిస్తూ సర్వే సిబ్బందికి మార్గనిర్దేశం చేస్తున్నారు. సర్వేలో మొత్తం 85 వేల మంది ఎన్యుమరేటర్లు, 8,500 మంది సూపర్‌వైజర్లు పాల్గొంటున్నారు. ఇంటి నంబరు, యజమాని పేరు నమోదు చేసే కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు పాల్గొంటున్నారు. ప్రతి కుటుంబంలో సభ్యులందరి ఫోన్, ఆధార్ నంబర్లు సహా సమస్త వివరాలతో కూడిన 75 ప్రశ్నలను అడిగి నమోదు చేసుకుంటున్నారు. రాష్ట్రంలో మొత్తం 1,17,44,954 కుటుంబాలున్నాయని.. ఇళ్లను 87,092 ఎన్యూమరేషన్ బ్లాక్‌లుగా విభజించి కులగణన చేపట్టినట్లు రాష్ట్ర ప్రణాళిక శాఖ తెలిపారు.అన్ని వర్గాలకు సామాజిక న్యాయం కాంగ్రెస్?తోనే సాధ్యమని, రాహుల్ గాంధీ నాయకత్వంలో అందరికి సామాజిక న్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తదితర కీలక నేతలు హాజరయ్యారు. దేశంలో రాజ్యాంగ పవిత్రతను కాపాడింది కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. గాంధీ పరివార్ రాజ్యాంగాన్ని కాపాడే ప్రయత్నం చేస్తుంటే.. మోడీ పరివార్ రాజ్యాంగాన్ని విచ్చిన్నం చేస్తోందని ౖ÷ర్ అయ్యారు. రాజ్యాంగ పరిరక్షణలో రాహుల్ గాంధీ వెంట దేశ ప్రజలంతా ఉన్నారన్నారు. ప్రతి ఒక్క వర్గానికి కాంగ్రెస్ పార్టీ న్యాయం చేసిందని.. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు కాపాడింది కాంగ్రెస్సేనని వ్యాఖ్యానించారు. కుల గణనతోనే ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులు తెలుస్తాయని.. ఇందుకోసమే దేశవ్యాప్తంగా కుల గణన కోసం కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని తెలిపారు. దేశంలో సామాజిక న్యాయాన్ని అందించింది ఒక్క కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట ప్రకారమే తెలంగాణలో కుల గణన చేపట్టామని.. కుల గణన సర్వే ఇప్పటి వరకు 92 శాతం పూర్తి అయ్యిందని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జన గణన సర్వేలోనూ కులాల లెక్కలు తీయాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

## జర్నలిస్టులకు ఇల్లస్థలాల వ్యవహారం... కాంగ్రెస్, బిఆర్ఎస్ పాలకులదే పాపం

(మొదటి పేజీ తరువాయి)

అడుగడుగునా అవమానించిన ఘటనలు కోకొల్లలుగా ఉన్నాయని బండి సంజయ్ గుర్తుచేశారు. 'బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలకుల నిర్లక్ష్య ఫలితమే నేటి సుప్రీంకోర్టు తీర్పు. ఈ రెండు పార్టీలు జర్నలిస్టులను రోడ్డు పాల్జేయడమే కాకుండా చేతికి వస్తుందని వేయికళ్లతో ఎదురు చూసిన ఇండ్ల స్థలాలను చేతికి అందకుండా చేశాయి. జర్నలిస్టుల నోటికాడ ముద్దను లాగేసుకున్నాయి. సుప్రీంకోర్టు తీర్పుతో జర్నలిస్టు కుటుంబాల బాధ వర్ణణాతీతం. అసలు జర్నలిస్టులు చేసిన తప్పేమిటి. ఈ రెండు పార్టీలకు జర్నలిస్టులపై ఎందుకంత కక్ష. పైసాపైసా కూడబెట్టి డబ్బులు చెల్లించినా ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా 17 ఏళ్లు జాప్యం చేస్తారా. నేటి సమాజంలో జర్నలిస్టుల సేవలు వెలకట్టలేనివి. చాలీచాలని జీతాలతో బతుకీడుస్తున్నారు. అయినా తమ వార్తలతో నిరంతరం సమాజాన్ని చైతన్యవంతం చేసేందుకు అహర్నిశలు తపన పడతున్నారు. ప్రభుత్వం వాళ్లకు కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా అన్యాయం చేస్తోంది. వాళ్లకు హెల్త్ కార్డులు కూడా పనిచేయడం లేదు. ఉండటానికి ఇండ్లు లేక అ÷-దదె కట్టలేక, పిల్లల ఫీజులు కూడా చెల్లించే స్థోమత లేక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా కుటుంబం కంటే సమాజాన్ని చైతన్యవంతం చేయడమే ప్రధానమని నమ్మి జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్నారు. ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూసి ఎంతోమంది జర్నలిస్టులు అసువులు బాశారు. జర్నలిస్టులను ఆదుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తీవ్రంగా విఫలమయ్యాయి' అని బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.'ఇకనైనా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలి. సుప్రీంకోర్టు తీర్పు బాధాకరమే అయినప్పటికీ ప్రభుత్వం తనకున్న విచక్షణ అధికారాలను ఉపయోగించి జర్నలిస్టులకు ఇండ్లను కేటాయించాలి. అలాగే గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో ఇండ్లులేని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలను వెంటనే మంజూరు చేయాలి. ఈ విషయంలో ప్రభుత్వానికి భారతీయ జనతా పార్టీ పక్షాన పూర్తిగా సహకరించేందుకు సిద్ధం. అలాగాకుండా ఇండ్ల స్థలాలివ్వకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తే తాము చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదు. జర్నలిస్టులతో కలిసి మహోద్యమానికి కార్యాచరణ రూపొందిస్తాం. బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పట్టిస్తాం. అదే సమయంలో జర్నలిస్టులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. బీజేపీ అధికారంలోకి వచ్చాక హైదరాబాద్‌లోని జేఎన్జే హౌసింగ్ సొసైటీ జర్నలిస్టులతోపాటు రాష్ట్రంలోని అర్హులైన విలేకరులందరికీ ఇండ్లను కేటాయిస్తాం' అని బండి సంజయ్ హామీ ఇచ్చారు.

## ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ భారీ విజయం ఖాయం

(మొదటి పేజీ తరువాయి)

మంచి మాటలు చెబుతాడనుకున్నానన్నారు. బాలల దినోత్సవమైనా, రాజీవ్ సద్భావన యాత్ర అయినా, ఆయన పుట్టిన రోజు అయినా.. వేములవాడలో మీటింగ్ అయినా సరే కేసీఆర్‌ను తిట్టటమే పని అని.. దేవుళ్ల మీద ఒట్లు, హామీలకు తూట్లు, కేసీఆర్‌పై తిట్లు ఇవి తప్ప నువ్వేం పీకినవ్ అంటూ మండిపడ్డారు. ప్రజల దగ్గరకు పోతే జనాలను సీఎంను ఛీ కొట్టే పరిస్థితి ఉందన్నారు. కొడంగల్‌లో రైతులకు దగ్గరకు వెళ్లలేని పరిస్థితి రేవంత్‌ది అంటూ విమర్శించారు.నేరెళ్లలో ఒక సంఘటన జరిగిందని.. బాధితులకు న్యాయం చేసేందుకు తాను ప్రయత్నం చేశానన్నారు. వాళ్లను కలిశానని.. వీలైనంత వరకు సాయం చేశానన్నారు. మీరు రాజకీయం చేసే ప్రయత్నం చేశారని.. నెరేళ్ల ప్రజలంతా మొన్నటి ఎన్నికల్లో మాకే అత్యధిక ఓట్లు వేశారన్నారు. ప్రజాస్వామ్యంలో పాలకులు అంటే ప్రజలతో తిట్లు తిన్నా సరే వారి మనసు గెలుచుకునే ప్రయత్నం చేయాలంటూ చురకలంటించారు. కొడంగల్‌లో రైతులు ఏం అడిగారు.. తమ భూములకు ఎక్కువ డబ్బులు ఇవ్వాలని కోరారన్నారు. తొమ్మిది నెలలుగా నిరసన చేస్తున్నారని.. ధర్నాలు చేస్తున్నారన్నారు. అయినా వాళ్లకు సీఎం సమయం ఇవ్వలేదన్నారు. సీఎం తమ్ముడు, మంత్రులు ఎవ్వరూ వాళ్ల బతిమాలినా పట్టించుకోలేదన్నారు. ఆఖరికి కలెక్టర్ ప్రజాభిప్రాయ సేకరణకు వెళితే నిరసన తెలిపారని.. అదే రేవంత్ రెడ్డి పోయి ఉంటే ఉరికించి.. ఉరికించి కొట్టేవారన్నారు. సీఎం కేవలం అదానీ, తన అన్న, అల్లుడు, బావమరిదికి అమృతం పంచేందుకు మాత్రమే పని చేస్తున్నాడని.. ప్రజల కోసం ఏమీ చేయలేదంటూ మండిపడ్డారు. 28 సార్లు ఢిల్లీకి పోయిండని.. ఫ్లైట్ ఛార్జీలు వృథా తప్ప 28 రూపాయలు కూడా తీసుకురాలేదన్నారు. ఎనిమిది 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచారని.. వారంతా 8 రూపాయల నిధులు లేదన్నారు. ప్రజలందరూ కాంగ్రెస్, బీజేపీ చేస్తున్న పనులను గమనిస్తున్నారన్నారు.హైదరాబాద్‌లో ఓ ఆటో డ్రైవర్‌తో మాట్లాడితే ఈ ప్రభుత్వం పోయేందుకు ఏదైనా ఉపాయం లేదా అడుగుతున్నాడన్నారు. ఒకసారి ఓటు వేస్తే ఐదేళ్లు శిక్ష పడాల్నా అంటున్నాడని.. తప్పదు మరో నాలుగేళ్లు వీళ్లు పీక్క తింటూనే ఉంటారన్నారు. ఈ ముఖ్యమంత్రికి కనీస అవగాహన, పరిజ్ఞానం కూడా లేదన్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా సిరిసిల్లలో నేతన్నలు ఉన్నారని.. మరి ఇక్కడ పెట్టాల్సిన నూలు డిపోను తీసుకొని పోయి వేములవాడలో పెట్టిండంటూ ప్రశ్నించారు. గుండుకు దెబ్బ తాకితే మోకాలి మందు పెట్టినట్లుగా ఉందన్నారు. ఇంతా తెలివైన వాళ్లు ఉండటం మన అదృష్టమన్నారు. ఏడాది పాలనలో ముఖ్యమంత్రిని ప్రజలు ఇన్ని తిట్లు తిట్టటం నేను ఎప్పుడు చూడలేదన్నారు. మీడియా, యూట్యూబ్ వాళ్లు మైక్ పెడితే చాలు ఏమాత్రం సంకోచించకుండా రేవంత్ రెడ్డిని పొట్టు పొట్టు తిడుతున్నారన్నారు. ఆ తిట్లు విన్నాక రోషం ఉన్నోడైతే బిల్డింగ్ మీది నుంచి దూకి చస్తాడన్నారు. కానీ, రేవంత్ రెడ్డి కాబట్టి నడిచిపోతోందన్నారు. ఏడాదిలోపే ప్రభుత్వంపై ఇంత వ్యతిరేకత ఊహించలేదన్నారు. తెలంగాణ మీద గులాబీ జెండాకు ఉన్న ప్రేమ ఢిల్లీ పార్టీలకు ఉండదని.. కేసీఆర్ మాత్రమే తెలంగాణ మట్టి మనిషి అవుతాడని.. కాంగ్రెస్, బీజేపీ నేతలు ఢిల్లీ మనుషులేనన్నారు. మన నాయకుడి పోరాటం, తెలంగాణ విద్యార్థుల బలిదానాన్ని దీక్షా దివస్ సందర్భంగా మరోసారి గుర్తు చేసుకోవాల్సి ఉందన్నారు. ఆనాడు తెలంగాణ ఇయ్యాక తప్పని పరిస్థితిని తీసుకొచ్చింది కేసీఆర్ అని.. నవంబర్ 29, 2009 నాడు కేసీఆర్ అనే బక్క మనిషి, ఉక్కు సంకల్పంతో చేపట్టిన దీక్ష కారణంగానే తెలంగాణ సాధ్యమైందని స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పాటైన జూన్ 2వ తేదీ ఎంత ముఖ్యమో.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కీలక మలుపు అయిన దీక్షా దివస్ నవంబర్ 29 అంతే ముఖ్యమన్నారు. నవంబర్ 29 నుంచి డిసెంబర్ 9 వ తేదీ వరకు పదకొండు రోజులు జరిగిన దీక్ష కారణంగా అనివార్యంగా తెలంగాణ ఇవ్వాల్సి వచ్చిందన్నారు. ఏ రోజైతే తెలంగాణ ప్రకటన వచ్చిందో అదే డిసెంబర్ 9వ తేదీని విజయ దివస్‌గా జరుపుకుందామన్నారు. కాగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు హెచ్చరికలు జారీ చేశారు. బీఆర్ఎస్ నాయకులను పార్టీ మారాలని చెబుతున్నారట అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు రాజ్యాంగ దినోత్సవమని.. బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో ఆర్టికల్-3 ద్వారానే తెలంగాణ సాధ్యమైందన్నారు. అందుకే తెలంగాణ ప్రజలంతా ఆయనకు రుణపడి ఉంటారన్నారు. ఆయన చూపిన బాటలోనే బోధించు, పోరాడు, సమీకరించు అన్న విధానంలోనే కేసీఆర్ పోరాటం చేసి తెలంగాణ సాధించారని గుర్తు చేశారు.

## తెలంగాణలో విమానాశ్రయాల అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

నాయుడితో సమావేశమయ్యారు.ఆయనతో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులు ఉన్నారు. ఆయా ప్రాంతాల్లో ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వ హయాంలోనే వరంగల్ విమానాశ్రయాన్ని నూటికి నూరుపాళ్లు పూర్తి చేస్తామని కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. అనంతరం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. వరంగల్‌తోపాటు మరో మూడు.. పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలాబాద్ విమానాశ్రయాలను అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తమను కోరారన్నారు. అయితే పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం విషయంలో ఫీజిబిలిటీ స్టడీ చేయాల్సి ఉందన్నారు. అందుకు సంబంధించిన నివేదిక సానుకూలంగా వస్తే.. అనంతరం భూసేకరణకు వెళ్ల వచ్చని ఆయన చెప్పారు. ఇక ఆదిలాబాద్ విమానాశ్రయం మాత్రం రక్షణ శాఖ పరిధిలో ఉందని గుర్తు చేశారు. ఆ శాఖ నుంచి అనుమతి వస్తే.. ఆదిలాబాద్‌లో విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. అదీకాక ఆదిలాబాద్‌కు ఓ వైపు చత్తీస్‌గఢ్, మరోవైపు మహారాష్ట్రలు సరిహద్దులు ఉన్నాయన్నారు. దీంతో ఆ దరిదాపుల్లో విమానాశ్రయం లేదని గుర్తు చేశారు. అక్కడ విమానాశ్రయం ఏర్పాటు చేస్తే చాలా మందికి ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కె. రామ్మోహన్ నాయుడు అభిప్రాయపడ్డారు. మరోవైపు వరంగల్ విమానాశ్రయం విషయంలో తెలంగాణ ప్రభుత్వం ప్రో యాక్టివ్‌గా వ్యవహరిస్తూ.. భూసేకరణకు ఇప్పటికే సర్క్యులర్ సైతం జారీ చేసిందని ఆయన వివరించారు. ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా వరంగల్‌లో విమానాశ్రయాన్ని నిర్మిస్తామని ఆయన ప్రకటించారు. ఢిల్లీ పర్యటన కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ సోమవారం హైదరాబాద్ నుంచి బయలుదేరి వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి బిజీ బిజీగా గడుపుతున్నారు. మంగళవారం ఉదయం కేంద్ర పౌర విమానాయానశాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడుతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. అంతకుముందు పౌర విమానయాన శాఖ మంత్రి కార్యాలయానికి సీఎం రేవంత్ రెడ్డి విచ్చేయడంతో.. ఆయనకు ఎదురేగి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇద్దరు ఆలింగనం చేసుకున్నారు. ఆ తర్వాత తన కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలను కేంద్ర మంత్రి శాలువాలతో సత్కరించి.. తిరుమల శ్రీవారి ప్రతిమలను వారికి అందజేశారు. అనంతరం వారు.. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతోపాటు ఆ శాఖకు చెందిన ఇతర ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు.తెలంగాణలో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటుకు అనుమతితోపాటు వరంగల్ విమానాశ్రయం అంశాలపై వారు కులంకుషంగా చర్చించారు. ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్రమంత్రులను సైతం సీఎం రేవంత్ రెడ్డి కలవనున్నారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు,నిధులు తదితర అంశాలను ఈ సందర్భంగా వారితో సీఎం చర్చించనున్నారు.

## గెలిస్తే..సరేసరి..లేకుంటే ట్యాంపరింగా?

### - కెఎ పాల్ పిటిషన్‌పై సుప్రీం ఆగ్రహం

**న్యూఢిల్లీ,నవంబర్ 26 (పీసీడబ్ల్యూ న్యూస్):** గెలిస్తే ఇవిఎంలు మంచివి..లేకుంటే చెడ్డవా అంటూ సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈవీఎంలను రద్దుచేసి దేశవ్యాప్తంగా ఎన్నికల్లో మళ్లీ బ్యాలెట్ విధానాన్ని తీసుకుని రావాలంటూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈవీఎం విధానాన్ని రద్దు చేసి తిరిగి పేపర్ బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికల నిర్వహించేలా ఆదేశాలివ్వాలని కోరుతూ కేఏ పాల్ పిటిషన్ దాఖలు చేశారు. విదేశాల్లో ఇప్పటికీ బ్యాలెట్ విధానాన్నే అనుసరిస్తున్నారని, భారత్ కూడా దాన్నే కొనసాగిస్తే బాగుంటుందని అన్నారు. అంతేకాకుండా.. ఎన్నికల సందర్భంగా దేశంలో రూ.వేల కోట్లలో అవినీతి జరుగుతోందని ఆరోపించారు.ఈ పిటిషన్‌పై సుప్రీం ధర్మాసనం ఒకింత అసహనం వ్యక్తం చేసింది. 'ఇక్కడ ఏం జరుగుతోంది. మీరు గెలిస్తే ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయలేదు అంటారు. ఓడిపోతే మాత్రం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ట్యాంపరింగ్ జరిగిందంటారు. బ్యాలెట్ విధానాన్ని అనుసరించిన మాత్రాన అవినీతి ఆగిపోతుందని మీరు చెప్పగలరా?' అని ప్రశ్నించింది. అనంతరం ఈ పిటిషన్‌ను కొట్టివేసింది.



# సారాయి కేసులో ఒకరిపై పిడి యాక్ట్




**పరకాల, నవంబర్ 26 (పీసీడబ్ల్యూ న్యూస్):** పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గీసుకొండ మండలం మొగిలిచర్ల గ్రామానికి చెందిన దారావత్ ధన్ సింగ్ s/o మాన్య వయస్సు(50) సం. అనే వ్యక్తి ని పిడి యాక్ట్ క్రింద అరెస్ట్ చేసి వరంగల్ కలెక్టర్ ఆదేశాల మేరకు అతడిని చర్లపల్లి సెంట్రల్ జైలు నందు అప్పగించడం జరిగిందని అసిస్టెంట్ సూపరింటెండెంట్ మురళీధర్, సిఐ తాతాజీ తెలిపారు. గుడుంబా అక్రమ రవాణా కేసులో మొగిలిచర్ల గ్రామానికి చెందిన దారావత్ ధన్ సింగ్ అనే వ్యక్తి పై ఇప్పటి వరకు 6 కేసులు, అతడి బార్య పై 4 కేసులు నమోదైనప్పటికి ఇంకా గుడుంబా వ్యాపారం చేస్తూ ఎంతోమంది జీవితాలు నాశనం అయ్యేందుకు కారణం అవుతున్న నేపథ్యంలో వరంగల్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ అంజన్ రావు, జిల్లా ఎక్సైజ్ అధికారి అరుణ్ కుమార్ ల ఆదేశాల మేరకు సదరు వ్యక్తి పై పీడీ యాక్ట్ నమోదు చేయడం జరిగిందని, గుడుంబాను నిర్మూలించడం లో భాగంగా పెద్దఎత్తున గుడుంబా తయారీ, రవాణా, అమ్మకాలు చేస్తున్న వ్యక్తులు గుడుంబా వ్యాపారం మానుకోనట్లయితే వారందరి పై కూడా పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ దాడుల్లో ఎస్సై జ్యోతి, సత్తయ్య, కానిస్టేబుల్ అఖిల్, విజయకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి రవాణా చేస్తున్న నిందితుల అరెస్ట్

- సిఐ రమణమూర్తి, ఎస్ఐలు రవికుమార్, అరుణ్ గౌడ్



**నర్సంపేట, నవంబర్ 26(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేటలో వాహనాలు తనఖి చేస్తున్న సందర్భంలో గంజాయి రవాణా చేస్తున్న నిందితుల అరెస్ట్వివరాల్లోకి వెళ్తే వరంగల్ జిల్లా ఖానాపురం మండల కేంద్రానికి చెందిన ఒకరు పుల్లురి రాజేష్ తండ్రి సాంబయ్య, వయస్సు 21 సంవత్సరంలు , కులం గౌడ వృత్తి కిచెన్ వర్క్, రెండో వ్యక్తి గొట్కుల నవీన్ తండ్రి వీరన్న, వయస్సు 22 సంవత్సరంలు కులం లక్కమారి కాపు, వృత్తి విద్యార్థి, అను ఇద్దరు చిన్న నాటి నుండి స్నేహితులు, గతంలో వారిద్దరూ హైదరాబాద్ నందు బొడ ఉప్పల్లోని ఒక వాటర్ ప్లాంట్ నందు పని చేసిన సమయంలో గంజాయి తాగుడుకు అలవాటు అయినారు, అప్పటి నుండి వారు తరుచు గంజాయి తాగుచు ఉండేవారు. అలా వారు ఇద్దరు కలిసి తమగ్రామం అయిన ఖానాపురం నుండి హైదరాబాద్ కి వెళ్లి అక్కడ ఒక గుర్తు తెలియని మహిళ వద్ద నుండి గంజాయి కొనుగోలు చేసుకొని తిరిగి తమ స్వగ్రామం అయిన ఖానాపురంకి వస్తుండగా నర్సంపేట్ లోని మహబూబాబాద్ రోడ్లో గల భైరవ వైన్స్ వద్ద వాహనాలు తనిఖి చేస్తున్న నర్సంపేట పోలీస్ వారికి పట్టుబడినారు. పట్టుబడిన నిందితుల వద్ద నుండి 440 గ్రాముల ఎండు గంజాయి దాని విలువ 11 వేలు 1-సెల్ ఫోన్,1- ద్విచక్ర వాహనంను రికవరీ చేసి పై ఇద్దరు వ్యక్తులను రిమాండ్ కి తరలించడం జరిగింది. ఈ కేసులు ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన డి.రమణ మూర్తి, ఎస్ఎచ్ఓ నర్సంపేట, సిఎచ్ .రవి కుమార్ ఎస్ఐ,జి.అరుణ్ గౌడ్ నర్సంపేట, మరియు ఎం బాబు, ఏచ్సి మరియు పిసి లు కె.రవి, టీ.రమేష్, జి నాగరాజు, బి.మాన్సింగ్, రవీందర్, ఏచ్జి మరియు ఇతర సిబ్బందిని సిపి , డీసీపీ అభినందించారు.సిఐ రమణ మూర్తి, మరియు ఎస్ఐలు తెలిపారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

- రాజ్యాంగం ద్వారానే భారత దేశ సమగ్రతను కాపాడుకోగాలుగుతున్నాం
- భారత రాజ్యాంగం ఆమోదించి నేటికి 75ఏళ్ళు
- దళిత, బడుగు, బహుజన బలహీన వర్గాలకు అండ
- రాజ్యాంగ దినోత్సవం సందర్బంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కడియం
- రూ. 52లక్షలతో గ్రామ పంచాయతీ, అంగన్వాడీ, సిసి రోడ్ల నిర్మాణం





**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** 75వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజా పాలన విజయోత్సవ వేడుకలలో భాగంగా లింగాల ఘనపూర్ మండలం వనపర్తి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం, అంగన్వాడీ భవనం, సిసి రోడ్ల నిర్మాణానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాజ్యాంగం అమోదించుకొని నేటికి 75ఏళు ళ్ల. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత దేశం. రాజ్యాంగం ద్వారానే దేశ సమగ్రతను కాపాడు కోగలుగుతున్నామని అన్నారు. దేశంలో దళిత, బడుగు బలహీన వర్గాల ప్రజలు స్వేచ్ఛాయూత వాతావరణంలో జీవించగలుగుతున్నారని తెలిపారు. వనపర్తి గ్రామంలో 40 రూ. లక్షలతో మోడల్ పంచాయతీ భవనం నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామంలో అంతర్గత సిసి రోడ్లకు మరో రూ. 20లక్షలు మంజూరు ఇస్తానని అన్నారు. విద్యుత్ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. నవాబ్ పేట రిజర్వాయర్ నుండి చెరువులు నింపే ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ ఏడాది వనపర్తి గ్రామానికి 60 ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇస్తానని హామీ ఇచ్చారు. లింగాల ఘనపూర్ మండలంలో త్వరలోనే అన్ని రోడ్ల నిర్మాణ పనులను విడతల వారీగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతిపక్షాలు చేసే విమర్శలను ప్రజలు, రైతులు నమ్మవద్దని రైతు రుణ మాఫికి, 6 గ్యారెంటీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. వనపర్తి గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకోవడానికి మీ అందరి సహకారం, ఆశీర్వాదం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక రమ సహిత సత్యనారాయణ స్వామి వ్రతం వేడుకలు







**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఓరుగల్లు మహా నగరం లో అతి ప్రాచీనమై, దక్షిణ కాశీగా పిలవబడుతున్న శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి మరియు శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి దేవస్థానంలో తేది. 02.11.2024 నుండి తేది.01.12.2024 వరకి జరిగే కార్తీక మాసోత్సవాలు లో భాగంగా మంగళవారం శ్రీ వీరాంజనేయ స్వామి వారికి చందనం, ఆకుపూజ, మరియు ఏకాదశి సందర్భంగా ఉదయం రామకోటి స్థూపానికి అభిషేకం చేసి, రామకోటి రాసిన పత్రాలను స్థూపంలో నిక్షిప్తం చేసి, తదుపరి ఆలయ ప్రాంగణంలో ప్రధాన ఆలయ అర్చకులు సామూహిక రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించగా.., భక్తులు అధిక సంఖ్యలో సకుటుంబ సమేతంగా ఈ వ్రతంలో పాల్గొన్నారు. సాయంత్రం ఆకాశ దీపోత్సవం, ప్రదోషకాల రుద్రాభిషేకం, రాజోపచార పూజలు, నక్షత్ర హారతి, పవళింపు సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాలు కార్య నిర్వహణాధికారి శేషు భారతి, మెట్టుగుట్ట దేవస్థానం చైర్మెన్ పైడిపాల రఘు చందర్ ఆధ్వర్యంలో జరుగగా, అర్చకులు పరాశరం విష్ణువర్ధనాచార్యులు, రాగిచేడు అభిలాష శర్మ, పారుపల్లి సత్యనారాయణ శర్మ, ధర్మకర్తలు బైరి రాజు, వస్కుల ఉమ, దండిగం శ్రీనివాస్, రొడ్డ దయాకర్, బోగి కేదారి, మాడిశెట్టి జ్ఞానేశ్వరి, శ్రీ రాజ రాజేశ్వర సేవాసమితి సభ్యులు, ఆలయ సిబ్బంది అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ నెల 29 న శుక్రవారం రోజున మాస శివరాత్రి సందర్భంగా ఉదయం శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి వారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించి తదుపరి యాగ శాల లో రుద్ర హెూమం నిర్వహించి మధ్యాహ్నం శ్రీ స్వామి వారి శాంతి కళ్యాణ మహోత్సవం నిర్వహించబడును. సాయంత్రం ఆకాశ దీపోత్సవం, ప్రదోషకాల రుద్రాభిషేకం, రాజోపచార పూజలు, నక్షత్ర హారతి, పవళింపు సేవ కార్యక్రమాలు నిర్వహించబడును. కావున ఈ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వార్లని దర్శించి, అభిషేకించి స్వామి వాళ్లను కృపకు పాత్రులయ్యారు. **నిత్యాన్నదాత మాడిశెట్టి రాజేష్ కుమార్ ను ప్రత్యేకంగా అభినందించిన ఈ ఓ శేషు భారతి** ప్రసిద్ధిగాంచిన శ్రీ మెట్టుగుట్ట దేవాలయంలో నిత్యన్నదాన ట్రస్ట్ భవాన్ నిర్మించి, గత కొన్ని ఏండ్లుగా భక్తుల కోసం నిత్యం అన్నదానం చేయడం చాలా గొప్ప విషయమని, శ్రమతో కూడినదని, అయినను శ్రీ మెట్టు రామలింగేశ్వర కవ్వాన్స్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ మాడిశెట్టి రాజేష్ కుమార్- జ్ఞానేశ్వరి దంపతులు మహా అన్నదాన సేవ చేస్తూ.. అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.

# ప్రపంచంలోనే భారత రాజ్యాంగం అత్యున్నతమైనది

- 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్బంగా రాజ్యాంగ నిర్మాత బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన ఎంపీ డా. కడియం కావ్య




**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రపంచంలోనే భారత రాజ్యాంగం అత్యున్నతమైనదని, అలాంటి రాజ్యాంగాన్ని అందించిన ఘనత డా.బీఆర్ అంబేద్కర్కే దక్కుతుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. 75వ భారత రాజ్యాంగ దినోత్స వాన్ని పురస్కరించుకొని ఢిల్లీలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఎంపీ మాట్లాడుతూ.. భారత దేశానికి రాజ్యాంగము ఆమోదం ద్వారా దేశ ప్రజలకు రాజాకీయ, పరిపాలన పరంగా అనేక హక్కులు కల్పించబడ్డాయని, స్వాతం త్ర్యానికి పూర్వం దేశ ప్రజలకు వలస పాలకుల, రాజరికపు పాలకుల పాలనలో కేవలం పాలకులు చెప్పిందే అమలు అయ్యే దని భారత రాజ్యంగము ఆమోదం ద్వారా దేశంలోని కోట్లాది మంది ప్రజలకు విద్య, వైద్య సదు పాయాలు హక్కుగా పొందే అవకాశంతో పాటు అనేక పరిపాలన, రాజకీయ, సామాజిక, ఆర్థిక హక్కు లు ప్రజలకు భారత రాజ్యాంగము ఆమోదం ద్వారా రాజ్యాంగ నిర్మాతలు దేశ ప్రజలకు కల్పిం చారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో డా. బిఆర్.అంబేద్కర్ పాత్ర మరువలలేనిదని అన్నారు.

# గట్టు ముఖాంభిక ఆలయంలో శ్రీశ్రీ శ్రీ విశ్వేశ్వరనాథస్వామి ప్రతిష్టాపన

- మండల కేంద్రంలో విగ్రహాల శోభాయాత్ర



**బయ్యారం,నవంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** స్వస్తిశ్రీ చాంద్రమానేన సం?ర కార్తీక మాసం బహుళ ద్వాదశి, త్రయోదశి 2:బుధవారం, గురువారం శ్రీ గట్టు ముఖాంభిక (గట్టు ముసలమ్మ తల్లి) దేవాలయంలో శ్రీశ్రీశ్రీ విశ్వేశ్వర నాథ స్వామి ప్రతిష్టాపన మహోత్సవం 27-11-2024 నాడు ఉదయం 09:00 గం.లకు గణపతి పూజ, పుణ్యహవాచనం, గోపూజ, దీక్షాదారణ, పంచగవ్య ప్రాసన, అఖండ దీపారాదన జరుగుతుందని ఆలయ కమిటీ నిర్వహకుల మంగళవారం తెలిపారు. మధ్యాహ్నం 02:00 గం.లకు జలాదివాసం, పంచామృత వాసం,గణపతి - లక్ష్మీగణపతి, ఏకాదశ రుద్రహెూమం, ప్రదాన దేవతల మూలమంత్ర హెూమం,సాయత్రం 05:0 గంటలకు శయ్యాదివాసం - పుష్పాదివాసం జరుగుతుందనిదగురువారం 08:00 గం.లకు మాస శివరాత్రి మహోత్సవాన్ని పునష్కరించుకోని 09:00 గం.లకు లక్ష్మీగణపతి రుద్రహెూమం, దుర్గ శ్రీ సూక్త, మన్యుసూక్త, గట్టుముఖాంభిక మూలమంత్ర హెూమాలు జరుగును.ఉదయం 11:40 గం.లకు స్వాతి నక్షత్ర యుక్త అభిజిత్ లగ్న మందు యంత్ర మరియు విగ్రహా ప్రతిష్ఠాపన జరుగుతుందని ఆలయ కమిటి తెలిపారు.మధ్యాహ్నం 12:30 ని.లకు బలిహరణ-పూర్ణాహుతి దాతలకు సన్మాన వేద ఆశీర్వాచనము జరుగును. కావున భక్తులందరు ఈ కార్యక్రమంలో పాల్గోని శ్రీ గట్టు ముఖాంభికా , శ్రీశ్రీశ్రీ విశ్వేశ్వరనాథస్వామి వారి అనుగ్రహాన్ని పొందగలరని కోరారు.మహా అన్నదాన కార్యక్రమం 28-11-2024 శుక్రవారం నిర్వహిస్థున్నట్లు తెలిపారు.

# బిసి సంఘం జిల్లా అధికార ప్రతినిధి ఎన్నిక

- పంజాలా వెంకట్ గౌడ్



**నర్సంపేట, నవంబర్ 26, (పీసీడబ్ల్యూ న్యూస్):** జాతీయ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి గా పంజలా వెంకట్ గౌడ్ ని నియమించిన జాతీయ బిసిసంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సోల్తీ సారయ్య గౌడ్ మరియు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నీలారపు నరేందర్ అసంయుక్తంగా ఒక ప్రకటనలో తెలిపారు. పంజాల వెంకట్ గౌడ్ తెలంగాణ కోసం (ఏర్పాటు ) అహర్నిశలు శ్రమించారు. ఇదే కాకుండా ఎన్నో సామాజిక మార్పుల కోసం పలు ప్రజా సంఘాలతో ఉద్యమించారు. విద్య వైద్యం సేవలను ప్రజలకు అందుబాటులో తీసుకురావడం కొరకు వక్తగా ఉపన్యాసించి ప్రేరేణ కల్పించారు. ఈ అవకాశం కల్పించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు. నావంతు గా బిసి సంఘం అభివృద్ధి కి పాటుపడతనని అన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి సోల్తీ రవీ,పట్టణ టౌన్ అధ్యక్షులు జి.రవీ,ఉపాధ్యక్షులు వెంకటనారాయణ డివిజన్ ప్రధాన కార్యదర్శి మల్లేశం బిసి నాయకులు అనిల్,నాగరాజు,సంపత్, రాజు పాల్గొన్నారు.

# డిసిసిబి బ్యాంక్‌నీ తనిఖీ చేసిన టేస్కాబ్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు



**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని సహకార కేంద్ర బ్యాంక్ (డిసిసిబి) బ్యాంక్ నీ తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా రుణమాఫి 2024 కింద లబ్ధి పొందిన రైతులకు తిరిగి కొత్త పంట రుణాలు ఇవ్వాలని,అర్హత గల రైతులకు సంబంధించిన ఇన్వాలిడ్ ఆధార్లుగా ఉన్నటువంటి ఎర్రర్ లను ప్రభుత్వం వారి అనుమతితో సరియైన ఆదార్ కాపీలను సమర్పించి రైతులకు లబ్ధి చేకూరేల చేయాలని అన్నారు. బంగారం రుణాలు,లోన్ రికవరీ పై దృష్టి సారించాలని బ్యాంక్ సిబ్బందికి సూచనలు ఇవ్వడం జరిగింది. వీరి వెంట డిసిసిబి డైరెక్టర్ చాపల యాదగిరిరెడ్డి, ఏజిఎం కృష్ణ మోహన్, బ్యాంక్ సిబ్బంది ఉన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు: ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**చిట్యాల, నవంబర్ 26(పీసీడబ్ల్యూ న్యూస్):** దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. చిట్యాల మండలంలోని ఒడితల, గోపాలపూర్, జడలపేట, నైన్ పాక, చైన్ పాక గ్రామాలల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జీఎస్సార్ పాల్గొని కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం ఆయా కేంద్రాల వద్ద ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులెవరూ దళారుల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వం నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలని అలాగే సన్న వడ్లకు 500 బోనస్ ప్రభుత్వం ఇస్తుందని సూచించారు. ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. పేదలకు, రైతాంగానికి మేలు చేయాలని ప్రజా ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నట్లు ఎమ్మెల్యే గుర్తు చేశారు. రైతు రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కిందని, దేశంలో ఏ రాష్ట్రంలో చేయనటువంటి రెండు లక్షల రుణమాఫీని చేసిందని గుర్తు చేశారు. సంక్రాంతి నుంచి పేదలకు, స్కూలు విద్యార్థులకు, హాస్టళ్లకు సన్న బియ్యం ఇవ్వబోతున్నట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. గతంలో పనిచేసిన ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి లేదని బీఆర్ఎస్ ఏనాడూ రైతాంగాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి. ఎస్సీ సెల్ స్టేట్ కన్వీనర్ దబ్బేట రమేష్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూలశంకర్ గౌడ్ . మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య. ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ ఏకు రవీందర్.మాజీ సర్పంచులు కామెడీ రత్నాకర్ రెడ్డి. గజ్జి రవి. సాంబ లక్ష్మి. శ్రీనివాస్. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాలు...



**కరీంనగర్, నవంబర్ 26 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాజ్యాంగ దినోత్సవ ంలో కరీంనగర్ లోని అంబేద్కర్ కూడలివద్ద మానకొండూర్ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి. అనంతరం స్వీట్లు పంచి రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## అంగన్వాడి కేంద్రాన్ని ప్రాథమిక పాఠశాలగా మార్చిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర, నవంబర్ 26 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని ఈరోజు మధురానగర్,పత్తికుంటపల్లి అంగన్వాడీ కేంద్రంలను పూర్వ ప్రాథమిక పాఠశాలలు గా మార్చి ఆ పాఠశాలలకు డిపార్ట్మెంట్ తరఫున పాఠశాలలకు వచ్చే పిల్లలకి ఒక్కొక్కరికి రెండు డ్రెస్సులు యూనిఫామ్స్, యూకేజీ ఎల్కేజీ బుక్స్ రావటం జరిగింది వాటిని గౌరవ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కేంద్రమునకు వచ్చి 3 నుండి 5 సంవత్సరాల పిల్లలందరికీ అందజేయడం జరిగింది. మండల ప్రజా ప్రతినిధులు మరియు సీడీపీఓ .కస్తూరి,సూపర్వైజర్ రేణుక, అంగన్వాడి టీచర్ లక్ష్మి ,ఆయా గౌతమి,పిల్లల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కరీంనగర్ కలెక్టరేట్‌లో సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించిన అధికారులు..



**కరీంనగర్ టౌన్, నవంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, జిల్లా అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నేషనల్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం పాల్గొన్న నగర మేయర్ సునీల్ రావు..

**కరీంనగర్ టౌన్, నవంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణంలోని ప్రాచీన విద్యా సంస్థ నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో నేషనల్ ప్యాలెస్, హుస్సేనిపురలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ వై.సునీల్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ప్రారంభించారు, మాజీ డిప్యూటీ మేయర్ మొహమ్మద్ అబ్బాస్ సమీ, కార్పొరేటర్లు గౌషియ బేగం, అజహరుద్దీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సహకార రంగంలో కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకుకు దక్కిన అరుదైన గౌరవం





**కరీంనగర్ జిల్లా, నవంబర్ 26 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పాలకవర్గ సభ్యులు చండీఘర్ రాజ్ భవన్లో హర్యానా గవర్నర్ తెలంగాణ రాష్ట్ర వాస్తవ్యులు బండారు దత్తాత్రేయ ని మర్యాద పూర్వకంగా కలసి దేశవ్యాప్తంగా ఉన్న సహకార బ్యాంకులలో కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కు గత (9) సంవత్సరాలలో (8)సార్లు అత్యున్నతమైన బెస్ట్ బ్యాంక్ అవార్డు వచ్చిన విషయాన్ని తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా గవర్నర్ బండారు దత్తాత్రేయ తెలంగాణకు ఈ గౌరవాన్ని తీసుకువచ్చిన బ్యాంకు అధ్యక్షులు కొండూరు రవీందర్ రావుని, వైస్ చైర్మన్ పింగిలి రమేష్ ని,CEO సత్యనారాయణరావుని మరియు పాలకవర్గ సభ్యులందరినీ అభినందించడం జరిగింది.తదుపరి సభ్యులందరికి అల్పాహార విందు ఏర్పాటు చేసి గవర్నర్ స్వయంగా వారందరితో కలసి కూర్చుని తిన్నారు. తర్వాత ప్రతి సభ్యుడిని వ్యక్తిగతంగా శాలువాతో సత్కరించి మెమెంటోలను అందించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు ఉచ్చిడి మోహన్ రెడ్డి, అలువాల కోట పాల్గొన్నారు.

## ప్రజల హక్కుల కోసం తమ జీవితాన్ని అంకితం చేసిన గొప్ప త్యాగశీలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్: ప్రిన్సిపాల్ మేకల రమేష్



**చిట్యాల, నవంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల.కళాశాలలో ప్రిన్సిపాల్, మేకల రమేష్ సమక్షంలో రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ మన దేశానికి రాజ్యాంగం అందించిన మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, విద్యాశాలి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రజల కోసం ప్రజల ఆశయాల కోసం ప్రజల ఉన్నతి కోసం ప్రజల హక్కుల కోసం తమ జీవితాన్ని అంకితం చేసిన గొప్ప త్యాగశీలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత వ్యవస్థ పటిష్టమైనదిగా ఉందంటే ప్రజల హక్కులు స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం ఈరోజు నిలబడుతుంది అంటే దేశ రక్షణ ఒక కవచం లాగా నడుస్తుందంటే ప్రజల హక్కులకు ఏమాత్రం భంగం కలిగిన తత్వ రమే న్యాయస్థానాలు గెలిచి న్యాయం జరుగుతుందంటే లోక రక్షణకు రాజ్యాంగం అనే ఆయుధాన్ని మన చేతిలో పెట్టి నేనున్నాను అనేటువంటి ధైర్యాన్ని ఇచ్చిన ధీరశాలి అంబేద్కర్ అని కొనియాడారు తదనంతరం విద్యార్థిని విద్యార్థులకు రాజ్యాంగం పట్ల వ్యాసరచన పోటీలు నిర్వహించారు అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి టెంకాయలు కొట్టి పూలమాలవేసి ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు నీలం రవీందర్, ధనలక్ష్మి, వాసాల వెంకటేశ్వర్లు, వాణి, సమీరా, రాజు, ఆయేషా, జోష్న, శ్రీలత, రామస్వామి, వేల్పుల భాస్కర్, రాజు, రాజేంద్రప్రసాద్, శ్రీకాంత్, చెబిరుద్దీన్, ప్రసన్న, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి...

● మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి



**తిమ్మాపూర్, నవంబర్ 26 (పీసీడబ్ల్యూ న్యూస్):** గ్రామాల్లో అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం తిమ్మాపూర్ మహాత్మా జ్యోతీరావు పూలే మోడల్ స్కూల్ లో గ్రామీణ రహదారుల నిర్మాణం (సీఆర్ఆర్) నిధులు 60 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు, మహాత్మానగర్ ఉపాధిహామీ పథకం కింద రూ.22 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు ఆయన భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం నిధులతో గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఈ నిధులతో పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు, మూత్రశాలల నిర్మాణం, రవాణా సౌకర్యాలు మెరుగుపర్చేందుకు వీలుగా రోడ్ల నిర్మాణం వంటి పనులు చేపడుతున్నామని ఆయన వివరించారు. ఆయా అభివృద్ధి పనులు చేపట్టడం వల్ల గ్రామాలు, పల్లెల రూపురేఖలు మారుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం పనులతో అటు పల్లెల అభివృద్ధి చెందడమే కాకుండా ఇటు వలసల నివారణ జరుగుతోందని ఎమ్మెల్యే కవ్వంపల్లి పేర్కొన్నారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజినీర్ చంద్రశేఖర్, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ మంజులాభార్గవి,మండల పరిషత్ అభివృద్ధి అధికారి విజయ్ కుమార్, ఎంపీవో సురేందర్, పంచాయతీరాజ్ ఏఈ సురేందర్ రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సరిత, కాంగ్రెస్ నాయకులు కుంట రాజేందర్ రెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, పోలు రాము, నగునూరు శ్రీనివాస్, గవ్వల రాజేందర్ రెడ్డి, గవ్వల రవీందర్ రెడ్డి, గూడ కమలాకర్, దుర్గా ప్రసాద్, మధుకర్ రెడ్డి, సమద్, పోలు రమేశ్, ఆసిక్ పాషా, మాచర్ల కిరణ్ పాల్గొన్నారు.

## విద్యార్థినితో నగ్న పూజలకు యత్నం..!

● మంథని ఎస్సీ బాలికల వసతి గృహం ఔట్సోర్సింగ్ వర్కర్ మల్లమ్మ ను విధుల నుండి తొలగించాలి: ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్





**మంథని, నవంబర్ 26 (పీసీడబ్ల్యూ న్యూస్):** మంథని మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ వర్కర్ మల్లమ్మ పదో తరగతి అమ్మాయి కి మాయమాటలు చెప్పి నగ్నంగా పూజలు చేస్తే డబ్బులు వస్తాయని చెప్పి స్కూలు నుంచి వెళ్లి తన రూముకు నేరుగా తీసుకొని వచ్చి మరొక వ్యక్తిని పిలిపించి వీడియో కాల్ మాట్లాడించి అమ్మాయిని భయభ్రాంతులకు గురి చేయడం జరిగింది. ఇట్టి విషయంపై తల్లిదండ్రులు విషయం తెలుసుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపై వెంటనే స్పందించి మల్లమ్మ అనే ఔట్సోర్సింగ్ వర్కర్ ను విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ స్వప్న మద్దతుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, కెవిపిఎస్ నాయకులు మంథని లింగయ్య, విద్యార్థి సంఘం నాయకులు కదారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 6న జన సభను జయప్రదం చేయండి

● సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్.....



**చిట్యాల, నవంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో వచ్చేనెల 6న వరంగల్ నగరంలో జన సభను జయప్రదం చేయాలని కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది... ఈ సభకు ముఖ్య అతిథిగా సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దిబ్బంకర్ భట్టాచార్య గారు కేంద్ర కమిటీ సభ్యులు నైనాలశెట్టి మూర్తి గారు రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా హాజరవుతున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేసే పరిస్థితి కనిపించడం లేదు రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రమౌతుంది ఉద్యోగ ఉపాధి అవకాశాలు సన్నగిల్లుతున్నాయి రైతులు ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి మూలంగా సన్నా చిన్న కారు రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు కార్మికులకు కనీస వేతనాలు అందడం లేదు మహిళలకు రక్షణ ప్రశ్నార్థకంగా మారింది కుల దురంకర హత్యలకు తెలంగాణ కేంద్రంగా మారింది పోడు భూముల సమస్య పరిష్కరించలేదు ఆదివాసీలు గిరిజనులు అభద్రత భావంతో బతుకులు వెళ్లదీస్తున్నారు విద్యార్థులు రోడ్లపైకి రావలసిన పరిస్థితి ఏర్పడింది విద్యారంగం నిర్వీర్యం చేయబడుతుంది ప్రజలకు వైద్యం అందని ద్రాక్ష లాగా మారింది వైద్య రంగాన్ని ప్రక్షాళన చేయవలసి ఉంది అసంఘటితనంగా కార్మికులలో కష్టాల సుడిగుండంలో కన్నీరు పెడుతున్నారు డబుల్ బెడ్ రూమ్ ఇస్తానన్న ప్రభుత్వం ఇవ్వడం లేదు చెరువులను కుంటలను సహజ వనరులను ప్రభుత్వ భూములను పెద్దలు కబ్జా చేసి దోచేస్తున్నారు వాటి రక్షణకు పూనుకోవాలి ఇలా ప్రతి రంగంలో నిర్లక్ష్యం చేయబడి రాష్ట్ర అభివృద్ధి వైపు కాకుండా తిరోగమనవైపు వెళుతుంది గత ప్రభుత్వం అనుసరించిన విధానాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తుంది ఇచ్చిన హామీలు నేటికీ అమలు కాలేదు ఇలాంటి సమయంలో చైతన్యవంతమైన తెలంగాణ కోసం మళ్లీ పోరాటం చేయాలని జనసభ జరుగుతుంది అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం సిపిఐ . ఎం ఎల్ లిబరేషన్ పార్టీ మండల కార్యదర్శి పర్లపెల్లి శ్రీకాంత్ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పట్టణ కార్యదర్శి చంద్రగిరి శంకర్ జిల్లా కమిటీ సభ్యుడు కసర వేణి కుమార్ అమాలి కార్మికులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్‌కు ఎమ్మెల్యే కవ్వంపల్లి నివాళి...



**అల్గునూర్, నవంబర్ 26 (పీసీడబ్ల్యూ న్యూస్):** రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మంగళవారం తిమ్మాపూర్ మండలం అల్గునూరు చౌరస్తాలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీ నాయకులతో కలిసిన పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ రాజ్యాంగం లోని మౌలికమైన మార్గదర్శక సూత్రాలను పాటించాల్సిన అవసరాన్ని ఈ రోజు మనకు గుర్తు చేస్తుందన్నారు. అందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వపు విలువలను కొనసాగిస్తూనే పౌరులుగా మన హక్కులు కాపాడుకుంటూ బాధ్యతలను నిర్వర్తించేందుకు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రతిన పూనాల్సి అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగం స్ఫూర్తితో ప్రజాస్వామ్య ఆదర్శాలను ప్రతిబింబిస్తూనే సమాజ హితం కోసం పని చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.డివిజన్ అధ్యక్షుడు తమ్మనవేణి రమేశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గోపు మల్లారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సముద్రాల లక్ష్మణ్ , కాల్వ మల్లేశం, నేరెళ్ల జంపయ్య, కొమురయ్య, లక్ష్మణ్, ఉప్పులేటి రాజు, చిరంజీవి, ఆసిక్ పాషా, బోయిన కృష్ణబాబు, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ పనుల నాణ్యతలో రాజీ పడేదే లేదు

● ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా పలు కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ● కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజల ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటాం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొర్రూర్ ప్రతినిధి, నవంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గంలోని పెద్దవంగర మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి నేడు ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా పెద్దవంగర మండలం కొరిపల్లి గ్రామంలో సుమారు పన్నెండు లక్షల రూ, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నూతన అంగన్వాడీ నిర్మాణ పనుల ప్రారంభానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి .పెద్దవంగర మండలం, గంట్లకుంట గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నూతన సీసీ రోడ్లనిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాయంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందని తనపై ఎవ్వరు ఎన్ని అసత్య ఆరోపణలు చేసిన పాలకుర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో రోల్ మోడల్ గా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల నిర్ణయాలకే అధిక ప్రాధాన్యత అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే తమలక్షమని అన్నారు,గ్రామ ప్రజలతో గ్రామంలో ప్రకటించిన ఎమ్మెల్యే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు, నిర్ణీత కాలంలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని, నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు, గ్రామస్తులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను త్వరలో హామీ ఇచ్చారు,గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి తెలిపారు.గ్రామాల్లో సమస్యలు తమ దృష్టి తీసుకురావాలని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే వెంట మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



# మండలంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కోరం కనకయ్య భూమి పూజలు, శిలాఫలకాల ఆవిష్కరణ

- ఎన్.ఆర్.జి.ఎస్ ద్వారా 60 లక్షల నిధులు
- ఇందిరమ్మ రాజ్యం మన అందరిది: ఎమ్మెల్యే కోరం కనకయ్య



**బయ్యారం, నవంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి జాతీయ ఉపాధి హామి నిధులతో రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో ఒకే రోజు పనుల ప్రారంభోత్సవలకు స్థానిక ఎమ్మెల్యే లకు ఆదేశాలు రావడంతో ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే మండలంలోని పలు అభివృద్ధి పనులకు రూ.60 లక్షల నిధులు వెచ్చించినట్లు తెలిపారు.మంగళవారం బయ్యారం సొసైటి అధ్యక్షుడు మూల మధూకర్ రెడ్డి,ఇల్లందు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ బిజ్జ వెంకటేశ్వర్లు ఆద్వర్యంలో పనుల ప్రారంభోత్సవానికి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.శిలాఫలకంలో కేటాయించిన నిధులు పలు గ్రామ పంచాయతీలకు ఈ విధంగా కేటాయించారు. రామచంద్రపురం 5 లక్షలు,, వెంకటాపురం 5 లక్షలు, కొత్తపేట 5 లక్షలు, బాలాజీపేట 5 లక్షలు, కొత్తగూడెం 6 లక్షలు, కంబాలపల్లి 6 లక్షలు, చర్లపల్లి 4 లక్షలు, కస్తూరి నగరం 5 లక్షలు, వీటిలో బయ్యారం మండల కేంద్రంలో ఇల్లందు ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఫారెస్ట్ ఆఫీస్ వరకు సిసి రోడ్డు నిర్మాణం నకు 15 లక్షల నిధులు మొత్తం పనులకు 60 లక్షలు నిధులు వెచ్చించి పనుల ప్రారంభోత్సవంనకు ఎమ్మెల్యే శిలాఫలకం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని,ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు ,బడుగు ,బలహీన వర్గాల వారికి న్యాయం చేస్తుందని ,ప్రతిపక్షాలు చేసే అసత్య ఆరోపణలు ఎవరు నమ్మ వద్దని అన్నారు. రాబోయే రోజులలో మరిన్ని అభివృద్ధి పనులు చేసి మండల అభివృద్ధి కి పాటు పడుతానని హామి ఇచ్చారు.అనంతరం చెన్నంగుల గడ్డ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంబించారు.రామచంద్రాపురం అంగన్ వాడి భవన నిర్మాణం నకు భూమి పూజ ,బాలాజీపేట , కస్థూరి నగరం ,వెంకటాపురం గ్రామాల్లో సిసి రోడ్డు పనులకు శంకు స్థాపనలు చేశారు. వినోభనగర్ లో ధాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విజయ,ఎంపిడిఓ విజయలక్ష్మి, పిఆర్ డిఈ వాసు,ఏఇ అనిల్, నాయకులు తిరుమల ప్రబాకర్ రెడ్డి,శైలజ, సూరం సుధాకర్ రెడ్డి, వీరబోయిన సంపత్, కవిత, చంద్రారెడ్డి,వెంకటఫతి,నర్సయ్య,సనప సోమేష్,పోలె బోయిన వెంకటేశ్వర్లు, రమణమ్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చాలి

- డిసెంబర్ 6న జరిగే జన మహాసభను విజయవంతం చేయండి
- సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సదయ్య



**టేకుమట్ల, నవంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలంలోని పెద్దంపల్లి గ్రామంలో ఈరోజు వచ్చేనెల 6న వరంగల్ నగరంలో జన సభను జయప్రదం చేయాలని కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దిబ్బంకర్ భట్టాచార్య కేంద్ర కమిటీ సభ్యులు నైనాలశెట్టి మూర్తి రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా హాజరవుతున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేసే పరిస్థితి కనిపించడం లేదు రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రమౌతుంది ఉద్యోగ ఉపాధి అవకాశాలు సన్నగిల్లుతున్నాయి రైతులు ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి మూలంగా సన్నా చిన్న కారు రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు కార్మికులకు కనీస వేతనాలు అందడం లేదు మహిళలకు రక్షణ ప్రశ్నార్థకంగా మారింది హత్యలు అత్యాచారాలు పెరిగిపోతున్నాయి కుల దురంకర హత్యలకు తెలంగాణ కేంద్రంగా మారింది పోడు భూముల సమస్య పరిష్కరించలేదు ఆదివాసీలు గిరిజనులు అభద్రత భావంతో బతుకులు వెళ్లదీస్తున్నారు విద్యార్థులు రోడ్లపైకి రావలసిన పరిస్థితి ఏర్పడింది విద్యారంగం నిర్వీర్యం చేయబడుతుంది ప్రజలకు వైద్యం అందని ద్రాక్ష లాగా మారింది వైద్య రంగాన్ని ప్రక్షాళన చేయవలసి ఉంది అసంఘటితనంగా కార్మికులలో కష్టాల సుడిగుండంలో కన్నీరు పెడుతున్నారు డబుల్ బెడ్ రూమ్ ఇస్తానన్న ప్రభుత్వం ఇవ్వడం లేదు చెరువులను కుంటలను సహజ వనరులను ప్రభుత్వ భూములను పెద్దలు కబ్జా చేసి దోచేస్తున్నారు వాటి రక్షణకు పూనుకోవాలి ఇలా ప్రతి రంగంలో నిర్లక్ష్యం చేయబడి రాష్ట్ర అభివృద్ధి వైపు కాకుండా తిరోగమనవైపు వెళుతుంది గత ప్రభుత్వం అనుసరించిన విధానాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తుంది ఇచ్చిన హామీలు నేటికీ అమలు కాలేదు ఇలాంటి సమయంలో చైతన్యవంతమైన తెలంగాణ కోసం మళ్లీ పోరాటం చేయాలని జనసభ జరుగుతుంది అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

# ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



**గంగాధర, నవంబర్ 26 (పీసీడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ లో ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మధుర నగర్ లో భారత రాజ్యాంగ దినోత్సవం ను ఘనంగా నిర్వహించడం జరిగింది. భారత పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ ఆమోద సుదినం. నవంబర్ 26 1949, మన దేశ రాజ్యాంగం ఆమోదించబడిన రోజు. ఈ సందర్భంగా రాజ్యాంగ పితామహులు, రూపకర్త ,ప్రపంచ మేధావి , భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన చేసిన కృషిని స్మరించుకోవడం జరిగింది. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగంగా కొనియాడబడుతుంది. దేశ ప్రజలందరికీ కుల, మత, లింగ వర్ణ భేదం లేకుండా చట్టం ముందు అందరూ సమానమే అని రాజ్యాంగం సూచించింది.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్.పిఓ ఎల్. సురేష్ సీనియర్ అధ్యాపకులు పి. గోపాల్ మరియు అధ్యాపక బృందం జె. ఇందూర, పి .ఇందిరా, రాజ మహేందర్, రాజు ,మహేశ్వర్, రాధాకృష్ణ రాజు ,దీప ఆఫీసు సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి యువత అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి: తహశీల్దార్ హేమ





**చిట్యాల, నవంబర్ 26( పిసిడబ్ల్యూ న్యూస్):** దేశ వ్యాప్తంగా కుల మతాలకు అతీతంగా అందరూ భారత రాజ్యాంగాన్ని అధ్యాయనం చెయ్యాలని నేటి యువత అంబేద్కర్ గారి ఆశయాలను కొనసాగించాలని తహశీల్దార్ హేమ అన్నారు.చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య ఆద్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం. సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా కేక్ కట్ చేశారుఅనంతరం తహశీల్దార్ హేమ గారు%వీణా% జయశ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీదేవి వెలుగు ప్రిన్సిపాల్ గోల్కొండ భిక్షపతి సెకండ్ %హా ×% ఖాన్ మాట్లాడుతూ మనకు,1947 ఆగస్టు 15న స్వాతంత్ర్య వచ్చిన తరువాత డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన ముసాయిదా కమిటీ చైర్మన్ గా భారత రత్న బాబా సాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల పాటు రచించి 26 నవంబర్ 1949న ఆమోదించిందని అన్నారు. అలాగే 26 జనవరి 1950 న్త అమలులోకి వచ్చిందని చెప్పారు. ఆ రోజు నుండి గణతంత్ర దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు. రాజ్యాంగాన్ని అమలు పర్చి 75 సంవత్సరాలు పూర్తి కావడం గొప్ప విషయం అని తెలిపారు. ఈ రాజ్యాంగ ద్వారా మనకు విదులు స్వేచ్ఛ హక్కులు సమానత్వం సౌభ్రాతృత్వం వివిధ రకాల ఉద్యోగాలు రిజర్వేషన్లన్లు ప్రభుత్యం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ఇలా ప్రతి ఒక్క జీవో రాజ్యాంగం ప్రకారం అమలు అవుతున్నాయని వారు అన్నారు. లినేటి యువత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాలను సిద్ధాంతాలను కొనసాగించాలని చెప్పారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శి రవి కుమార్ గారికి శాలువాతో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రవి కుమార్ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దబ్బెట రమేష్ %ాదీూఖీ% జిల్లా అధ్యక్షుడు గౌల్కొండ సురేష్ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య అంబేద్కర్ వాదులు కట్కూరి మొగిలి పుల్ల ప్రతాప్ బొట్ల ఆనందం గురుకుంట్ల కిరణ్ కనకం తిరుపతి గుర్రపు తిరుపతి పాముకుంట్ల చందర్ రాజమౌళి విగ్రహం దాతా కట్కూరి నర్సయ్య అంబేద్కర్ వాదులు మేదావులు కాలేజీ సిబ్బంది విద్యార్థులు యువతి, యువకులు కుల మతాలకు వివిధ రాజకీయ పార్టీలు అందరు తదితరులు పాల్గొన్నారు

# రూ.20 లక్షలతో రాఘవపూర్ పంచాయతీ భవనం...

- భూమిపూజ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి





**మానకొండూర్, నవంబర్ 26 (పీసీడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ మండలం రాఘవపూర్ గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) కింద 20 లక్షల నిధులతో గ్రామ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణ పనులకు మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ రైతుల సంక్షేమం, మహిళల సాధికారత, నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ పాలన ఏడాది పూర్తవుతున్న తరుణంలో ప్రభుత్వం చేసిన కార్యక్రమాల గురించి ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఓదెలు యాదవ్,వైస్ చైర్మన్ రామిడి తిరుమల్, మాజీ ఎంపీపీ ముద్దసాని సులోచన-శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, గసికంటి సంపత్, మీస సత్యనారాయణ, కోండ్ర సురేష్, కనుకం అశోక్, కొత్తకొండ శంకర్, ఇర్ఫాన్, రామిడి తిరుపతి, బందెల మహేందర్,చలిగంటి సంపత్, కనుకం కుమార్, రామగిరి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మ్యూజికల్ గార్డెన్‌కు పూర్వ వైభవం తెస్తాం: కూడా చైర్మన్ ఇనుగాల



**వరంగల్ ప్రతినిధి , నవంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ భద్రకాళి చుట్టూ మాడ వీధుల నిర్మాణం కొరకై మరియు కాకతీయ మ్యూసికల్ గార్డెన్ లో చేపట్టనున్న అభివృద్ధి పనులను వైస్ ఛైర్మన్ అశ్విని తానాజీ వాకడే, కుడా సీపీవో అజిత్ రెడ్డి, ఈఈ భీం రావు, హార్టికల్చర్ అధికారి గార్లతో వరంగల్ కుడా ఛైర్మన్ శ్రీ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గారు ఈరోజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ భద్రకాళి అమ్మవారి మాడ వీధులను త్వరితగతిన పూర్తి చేస్తామని, భద్రకాళి జలాశయం ను త్రాగు నీటి జలాశయంగా మారుస్తామని, భద్రకాళి చెరువు ఖబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెరువుపై సర్వే చేయించి నిర్మాణాలను తొలగిస్తామని తెలిపారు. అలాగే మ్యూజికల్ గార్డెన్‌కు పూర్వ వైభవం తెస్తామని వరంగల్‌లోని కాకతీయ మ్యూజికల్ గార్డెన్ పునరుద్ధరణ పనుల్లో వేగం పెంచామని, ఇప్పటికే దాదాపు 90శాతం పూర్తి అయిందని, త్వరలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. రూ.కోటీ 60 లక్షల కుడా నిధులతో గార్డెన్ పనులను చేపడుతున్నామని, రెండు మ్యూజికల్ ఫౌంటేన్‌లను ఏర్పాటు, వచ్చే సందర్శకులకు వీనుల విందైన సంగీతానికి అనుగుణంగా నాట్యం చేసే ఫౌంటేన్లను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. గార్డెన్ వెనుకబాగంలో ఒక ఫౌంటేన్, మధ్యలో ఒక ఫౌంటేన్ ఏర్పాటుచేసేలా ప్లాన్ చేస్తున్నామని తెలిపారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం వేడుకలు



**టేకుమట్ల, నవంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలం లోని బూర్నపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి నరేష్ భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తామని, రాజ్యాంగానికి కట్టుబడి నడుచుకుంటామని గ్రామస్తుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కార్మిక శాఖ మండల అధ్యక్షుడు రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, భారతదేశంలో ఆర్థిక అసమానతలు ఉండకూడదని అంటరానితనం కులవివక్షతను రూపుమాపేందుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తన మేధస్సును ఉపయోగించి భారత రాజ్యాంగాన్ని రచించి, నేడు పేద ప్రజలు అన్ని రంగాల్లో రాదనించేందుకు అవకాశం కల్పించారన్నారు. భారత రాజ్యాంగాన్ని ప్రతి భారతీయుడు గౌరవించాలని, భారత రాజ్యాంగం సక్రమంగా అమలు జరిగిన నాడు భారతదేశం ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన దేశంలో నెంబర్ వన్ స్థానంగా ఉంటుందని ఆయన అన్నారు. గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన విజయోత్సవల్లో పాల్గొన్న ఎంఎల్ఏ

- ఉపాధి హామీ పనులు ప్రారంభం
- దొంతి మాధవరెడ్డి
- ఎంఎల్సిలు బస్వరాజు సారయ్య , అలుగుబెల్లి నర్సిరెడ్డి
- కలెక్టర్ సత్య శారదా దేవి





**నర్సంపేట, నవంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** దుగ్గొండి మండలంలోని మందపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో పాల్గొని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ,ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య ,అలుగుబెల్లి నర్సిరెడ్డి .ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా నెరవేరుస్తునామన్నారు. భాగంగా ఎంజిఎన్ ఈఆర్ఎస్ కింద రూపాయల పనులను ప్రారంభించుకోవడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సత్య శారదా దేవి ,ఆర్డీవో ఉమారాణి మరియు ఉన్నతాధికారులు,మండల అధికారులు ప్రజాప్రతినిధులు, నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన ప్రభుత్వ విప్

**సీరోల్, నవంబర్ 26(పి.సి డబ్ల్యూ న్యూస్):** మండలం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మన్నెగూడెం గ్రామంలో అంబేద్కర్ సెంటర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆ మహనీయుని సేవలను స్మరించుకున్న ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్.అనంతరం వారు మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ న్యాయం,స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందిస్తూ రూపొందించబడిన మన భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న ఆమోదించబడిన సందర్భంగా సామాజిక న్యాయం విలువలకు పెద్దపీట ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించిన రూపకర్తలను స్మరిస్తూ,దేశ ప్రజలందరికీ భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా మండల,గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆస్తులను కాపాడండి..

- తరగతి గదులు, మరుగుదొడ్లు శుభ్రం చేయకపోవడంతో దుర్గంధం వెదజల్లు అపరిశుభ్రంగా మారిన వైనం
- విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులను నియమించండి









**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 26 (పీసీడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా కాజీపేట పట్టణం ప్రధాన రహదారి కి అనుకొని దాదాపుగా 60 సంవత్సరాల నుండి ఉన్న డెంకన్ బాబా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉన్నది. ఈ పాఠశాల లో కొంత ఖాళీ స్థలం ఉండగా అందులో రాష్ట్ర ప్రభుత్వం ఇంగ్లీష్ మీడియం ను ప్రారంభించినప్పటి నుండి ఇక్కడ ఇంగ్లీష్ మీడియం ప్రైమరీ స్కూల్ ప్రారంభించారు. కానీ, ప్రభుత్వ అధికారులు ఈ పాఠశాలను పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. అందుకు పెద్ద ఉదాహరణ ఈ పాఠశాలలో 10 క్లాస్ రూమ్ లు ఉన్నాయి. కానీ, అందులో పాఠాలు చెప్పే ఉపాధ్యాయుల మాత్రం ఆరుగురే ఉన్నారు. అంటే క్లాస్ కు ఒక టీచర్ కూడా ఉండరు అని అర్థం. అంతే కాకుండా ఇటీవల కొన్ని రోజుల క్రితం దొంగలు పడి కరెంటు వైర్లు ఇంకా కొంత సామగ్రి ని ఎత్తుకెళ్లడం జరిగింది. ఇంత జరుగుతున్న ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆరూరి వెంకటేశ్వర్లు గత రెండు నెలల నుండి పాఠశాలకు హాజరు అవడం లేదని అందులో పని చేసేవారు ఆరోపిస్తున్నారు. పాఠశాలలో పనిచేస్తున్న ఆయాలకు వేతనాలు ఇవ్వకపోవడం వలన, వారు తరగతి గదులను ఉడవడం లేదని, మరుగుదొడ్లను శుభ్రం చేయడం లేదని, దానికి కారణం అడగగా కరెంట్ లేకపోవడం వలన మోటారు నడవక నీరు లేక మరుగుదొడ్లను శుభ్రం చేయడం కుదరడం లేదని, కనీసం భోజనం చేసాక విద్యార్థులు చేతులు కడుక్కోవడం కూడా ఇబ్బందిగా మారిందని, మాకు వేతనాలు ఇవ్వకపోవడం వలన మా ఇల్లు గడవడం కూడా కష్టంగా మారిందని, పాఠశాల లో పనిచేసే వారు అంటున్నారు. వెంటనే విద్యా సంస్థల అధికారులు ఇతర ప్రభుత్వ ఉన్నత అధికారులు వెంటనే స్పందించి విద్యార్థిని, విద్యార్థులకు ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకుని తక్షణమే కరెంటు వేయించి ఈ పాఠశాలలో సీసీ కెమెరాలు బిగించి స్థానిక పోలీస్ స్టేషన్ కు అనుసంధానం చేయాలని కోరుతున్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



**జగిత్యాల నవంబర్ 26(పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవంప్రపంచంలో అతి పెద్ద లిఖిత రాజ్యాంగంగా భారత రాజ్యాంగానికి ప్రపంచ దేశాలతో ఎంతో గుర్తింపు ఉన్నదని మనమంతా రాజ్యాంగ స్ఫూర్తితో పని చేస్తూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలందించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ అన్నారు.భారత రాజ్యాంగం ఆమోదించి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలందరికి ప్రాథమిక హక్కులను కల్పించడంతో పాటు ప్రజల ప్రయోజనాలు లక్ష్యంగా చట్టాలను సైతం పొందుపరిచారని చెప్పారు. ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ లక్ష్యాలుగా ఏర్పడిన పోలీస్ వ్యవస్థలో ఉన్న మనమంతా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పని చేస్తూ సమాజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా సిబ్బంది చేరాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్, వేణు %=ూ×% లు, డిపిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బాధితులకు గల్ఫ్ ఎక్స్ గ్రేషియా మంజూరి పత్రాలు

- అందజేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**కొడిమ్యాల, నవంబర్ 26(పీసీడబ్ల్యూ న్యూస్):** కొడిమ్యాల మండలంలోని ఇద్దరు గల్ఫ్ మృతుల ఇళ్లను సందర్శించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మృతుల వారసులకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా మంజూరి పత్రాలు (ప్రొసీడింగ్స్) అందజేశారు. త్వరలో వీరి బ్యాంకు ఖాతాలకు ప్రభుత్వ ట్రెజరీ ద్వారా సొమ్ము నేరుగా జమ అవుతుంది. డబ్బు తిమ్మయ్యపల్లి గ్రామానికి చెందిన యదరవేణి రవీందర్ మార్చి 27న దుబాయిలో మరణించగా అతని భార్య మౌనికకు, నాచు పల్లి గ్రామానికి చెందిన కంకణాల శ్రీకాంత్ సెప్టెంబర్ 9న ఖతార్ లో మరణించగా అతని భార్య దివ్యకు ఎమ్మెల్యే రూ.5 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రొసీడింగులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి తన పాదయాత్రలో గల్ఫ్ గోస విన్నాడు. అధికారంలోకి రాగానే 'గల్ఫ్ గ్యారంటీ' అమలు చేశాడు. కేసీఆర్ లాగా కల్లబొల్లి.. ఖల్లివెల్లి కబుర్లతో మోసం చేయడం కాదు... 'గల్ఫ్ భరోసా' అంటే ఏమిటో రేవంత్ రెడ్డి అమలు చేసి చూపిస్తున్నాడని అన్నారు. గల్ఫ్ కార్మికులు, వారి పక్షాన వారి కుటుంబ సభ్యుల ఫిర్యాదులు స్వీకరించడానికి ప్రభు త్వం... హైదరాబాద్ బేగంపేట మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో ప్రతి మంగళవారం, శుక్రవారం ఉదయం 10 గం.ల నుంచి మధ్యాహ్నం 1 గం. వరకు "ప్రవాసీ ప్రజావాణి" కౌంటర్ ను నిర్వహి స్తున్నది. గల్ఫ్ కార్మికుల పిల్లలకు, ముఖ్యంగా గల్ఫ్ బాధితుల పిల్లలకు గురుకుల పాఠశాలల్లో ప్రాధా న్యతతో ప్రవేశాలు కల్పించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఎమ్మెల్యే సత్యం అన్నారు.



# గుండ్లపల్లిలో పంచాయతీ భవనానికి భూమిపూజ

- ఎమ్మెల్యే కోరిక మేరకు 2 గుంటలు భూదానం...
- ఉదారతను చాటుకున్న వంగల నర్సింహారెడ్డి...



**మానకొండూర్, నవంబర్ 26 (పీసీడబ్ల్యూ న్యూస్):** గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన వంగల నర్సింహారెడ్డి అనే రైతు గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం 30 లక్షల రూపాయలు విలువ చేసే రెండు గుంటల స్థలాన్ని దానం చేసి ఉదారతను చాటుకున్నాయి. ఆ స్థలంలో రూ.20 లక్షల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిదులతో గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణం పనులకు మంగళవారం మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి అవసరమైన స్థలం కోసం అన్వేషించినప్పుడు వంగల నర్సింహారెడ్డి కుటుంబానికి చెందిన స్థలం అనువుగా అనిపించిందన్నారు. అందుకే పంచాయతీ కోసం స్థలం కావాలని కోరినప్పుడు ఏమాత్రం ఆలోచించకుండా వంగల నర్సింహారెడ్డి 30 లక్షల రూపాయలు విలువ చేసే రెండు గుంటల భూమిని విరాళంగా ఉచ్చి ఉదారతను చాటుకున్నారని ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆయనను అభినందించారు. గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములైనప్పుడే ప్రగతి పరుగులు పెడుతుందన్నారు. **చొక్కారావుపల్లె లో...**చొక్కారావుపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 13 లక్షల రూపాయల నిధులతో టాయిలెట్లు, మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్ నిర్మాణం పనులకు మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ఏడాది పాలన పూర్తవుతున్న సందర్భంగా ప్రజాపాలన, ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా నియోజవర్గంలోని అన్ని మండలాలలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు.ఈ కార్యక్రమాల్లో మండల తహసీల్దార్ నరేందర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, గన్నేరువరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు కొమ్మెర రవీందర్ రెడ్డి, అనిల్, శ్రీధర్ రెడ్డి, కాల్వ కొమురయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# బస్తర్ ప్రాంతంలో ఆదివాసి ప్రజల హననాన్ని నివారించండి

- సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ, కేంద్ర కమిటీ కార్యదర్శి మల్లెపల్లి ప్రబాకర్ డిమాండ్




**సూర్యపేట, నవంబర్-26(పిసీడబ్ల్యు న్యూస్)ప్రతినిధి:**మధ్యభారతదేశంలోని గిరిజన ఏజెన్సీ బస్తర్ ప్రాంతంలో ఆదివాసి ప్రజలపై జరుగుతున్న మానవ హననాన్ని వెంటనే నివారించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కార్యదర్శి మల్లెపల్లి ప్రబాకర్ డిమాండ్ చేశారు. పార్టీ అధికార ప్రతినిధి బుద్ద సత్యనారాయణ అధ్యక్షతన గోదావరిలోయ ప్రతిఘటనోద్యమనేత కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి 40 వర్ధంతి సందర్భంగా సూర్యపేటలో అమరవీరుల సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా ప్రబాకర్ మాట్లాడుతూ నవంబర్ 7న చత్తీస్‌ఘడ్‌లోని సుక్మా జిల్లాలో ఇద్దరు ఆదివాసీ బాలికలను అరెస్టు చేశారని, ఇప్పటికీ వాళ్లను ఎక్కడ ఉంచారో సమాచారం కూడ లేదన్నారు. నవంబర్14వ తేదీన చత్తీస్‌ఘడ్‌లోని ఆదివాసీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సైనిక క్యాంపు మిలిటరీ, పోలీసు బలగాలతో ఆదివాసి గూడెంల మీదుగా రాకెట్ లాంఛర్లతో బాంబింగ్ చేశారని, ఈ దాడిలో ఒకరు చనిపోయి, కొద్ది మంది గాయపడ్డారని వెల్లడించారు. అట్లాగే ఆదివాసీ ప్రజల హక్కుల కోసం 2021 నుంచి శాంతియుత చట్టబద్ధ పోరాటాలు చేస్తున్న మూలవాసీ బచావో మంచ్ అనే సంస్థను ఆ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిషేధించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సంస్థకు చెందిన రఘు అనే అధ్యక్షుడు హైదరాబాదుకు వచ్చి, ఇటీవల మీడియా సమావేశంలో మాట్లాడిన విషయాలు అందరికీ తెలిసే ఉంటాయని గుర్తుచేశారు. ఇప్పుడు ఆ సంస్థను నిషేధించి అనేక మంది నాయకులను, సభ్యులను అక్రమ అరెస్టులకు గురిచేసి, తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఆ సంస్థకు చెందిన రఘుతోపాటు అనేకమందిని పట్టుకొని చంపేసే ప్రమాదం కూడా ఉన్నట్లు తెలియవస్తున్నదని అన్నారు. రాజ్యాంగ హక్కులకు వ్యతిరేకంగా జరుగుతున్న ఇలాంటి అమానుష, అప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా బుద్దిజీవులు, మేదావులు ముక్తకంఠతో ఖండించాలని పిలుపునిచ్చారు. మనువాద కాషాయ బీజేపీ నరేంద్రమోదీ, అమిత్ షాలు అనుసరిస్తున్న ఆదాని, అంబానీ లాంటి బడా కార్పొరేట్, సామ్రాజ్యవాద అనుకూల ప్రయోజనాలకు వ్యతిరేకంగా వర్గ పోరాటాలను తీవ్రతరం చేయాలని కోరారు. దోపిడీ, పీడన, అణివేతలకు వ్యతిరేకంగా భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడిన వప్లవ అమరుల ఆశయ సాధనలో తుది కంఠా కొనసాగుతామని ప్రతిన బూనాలని కోరారు. వెంటనే ఆపరేషన్ కగార్ పేరుతో జరుపుతున్న సామూహిక అత్యాచారాలను, హత్యలను వెంటనే మానుకొని, మిలటరీ పోలీసు క్యాంపులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈపై కార్యక్రమంలో భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి చిట్టబాబు, ఐపిఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ సంపంగి పద్మ, ఇఫ్టూ(శ్రామిక స్పందన) షేక్ షావలి తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



**గంగాధర, నవంబర్ 26 (పీసీడబ్ల్యూ న్యూస్):** చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తాముగంగాధర మండల కేంద్రంలో రూ.10 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతెలంగాణ రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తోంది.ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా ప్రభుత్వం ప్రణాళిక చేస్తోంది.చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నాము. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలన ఏడాది కాలం విజయవంతంగా పూర్తి చేసుకుంది.రానున్న రోజుల్లో ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రం మరింత అభివృద్ధిలోకి దూసుకెళ్తుందని ఆకాంక్షిస్తున్నాము. సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలి.ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమలరావు, గంగాధర సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, పడాల రాజన్న,తాళ్ళా శ్రీనివాస్ ,రోమాల రమేష్, దుబ్బాసి బుచ్చయ్య,రామిడి రాజిరెడ్డి,సత్తు కనుకయ్య,బట్టు లక్ష్మణ్ నారాయణ ,కర్ర విద్యాసాగర్ రెడ్డి, వోడ్నాల యగ్నేష్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి,జాగిరపు శ్రీనివాసరెడ్డి,పడితపల్లి కిషన్, అట్ల శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి మాజీ ఎంపీ గొట్టె భూపతిని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు...



**కరీంనగర్, నవంబర్ 26 (పీసీడబ్ల్యూ న్యూస్):** పెద్దపల్లి మాజీ ఎంపీ గొట్టె భూపతి సతీమణి, రాచకొండ పోలీస్ కమిషనర్ గొట్టె సుధీర్ బాబు తల్లి అయిన దివంగత గొట్టె శాంత ఇటీవలే మరణించి నందున మంకమ్మతోటలోని గొట్టె భూపతి నివాసంలో గొట్టె భూపతిని,గొట్టె సుధీర్ బాబుని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పరామర్శించారు. గొట్టె శాంత మృతికి గల కారణాలను తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.తన రాజకీయ జీవితంలో మాజీ అసెంబ్లీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావుతో ఉన్నటువంటి అనుబంధాన్ని మాజీ ఎంపీ గొట్టె భూపతి మంత్రి శ్రీధర్ బాబుతో గుర్తు చేసుకొని మాట్లాడారు. మంత్రితో పాటు పరామర్శించిన వారిలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్,కాంగ్రెస్ నాయకులు సమద్ నవాబ్,ఎం డి తాజ్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి, శ్రవణ్ నాయక్ ఉన్నారు.

# పట్టణ ఆర్య వైశ్య సంఘం వారి మున్సిపల్ కమిషనర్‌కి విజ్ఞప్తి...



**కరీంనగర్, నవంబర్ 26 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పట్టణములోని టెలిఫోన్ ఆఫీస్ చౌరస్తా లో గల పొట్టి శ్రీరాములు ఐలాండ్ లో ఈ మధ్య మెప్మా డిపార్ట్మెంట్ వారి చిరునామా బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది. పొట్టి శ్రీరాములు జయంతి మరియు వర్ధంతి రోజులలో కార్యక్రమాలు నిర్వహించుటకు ఆ బోర్డు ఆటంకి గా మారుతుందని, ఆ బోర్డు వలన పొట్టి శ్రీరాములు విగ్రహం కనిపించడం లేదు అని కరీంనగర్ పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు నగునూరి రాజేందర్ ఆధ్వర్యములో కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ని కలిసి అట్టి బోర్డు అక్కడి నుండి తొలగించాలని వినతి పత్రం అందజేయడముతో అట్టి బోర్డును అక్కడినుండి తొలగిస్తామని కమిషనర్ చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమములో పట్టణ ఆర్య వైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి పెద్ది వేణు గోపాల్, సుద్దాల వెంకటేష్, కొంజర్ల శ్రీకాంత్,పట్టణ ఆర్య వైశ్య యువజన సంఘం అధ్యక్షుడు తణుకు సాయికృష్ణ, చిట్టుమల్ల రాహుల్, యాంసాని కృష్ణ, హరికిషన్ పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికు ఉర్దూ యూనియన్ వారి వినతి పత్రం...

**కరీంనగర్ జిల్లా నవంబర్ 26 (పీసీ డబ్ల్యూ న్యూస్):** మంగళవారం రోజున ఉమ్మడి కరీంనగర్ జిల్లా (TUWJU) ఉర్దూ జర్నలిస్టు యూనియన్ తరపున జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కు వినతి పత్రం ఇవ్వడం జరిగినది. వినతి పత్రంలో ఉర్దూ జర్నలిస్టులకు కూడా జిల్లా అక్రిడేషన్ కమిటీలో ఒక మెంబర్ ను స్థానం కల్పించాలని కోరినారు. కలెక్టర్ పమేలా సత్పతి స్పందించి వినతి పత్రాన్ని కమిషనర్ (INPR) వారికి పంపిస్తానని చెప్పినారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎండి.నిసార్ అహ్మద్ పర్వాన, జనరల్ సెక్రెటరీ సయ్యద్ అస్గర్ హుస్సేన్, షాకీర్ ఓ సమద్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ, ఆలిం, అర్షద్,ఇష్తేకార్, ఆతిఫ్,సయీద్ పాల్గొన్నారు.



# నేరాల నియంత్రణకై పోలీస్ పెట్రోలింగ్, విజిబుల్ పోలీసింగ్‌లు నిర్వహించాలి

● డిఎస్పి శ్రీ సంపత్ రావు




**చిట్యాల, నవంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** వార్షిక తనిఖీల్లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీల్లో భాగంగా భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు తనిఖీ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ లోని మరియు సర్కిల్ ఆఫీసులో నీ స్టేషన్ రికార్డ్స్ , సిడి ఫైల్స్, ఇతర రికార్డ్స్ పరిశీలించడం జరిగింది. పోలీస్ స్టేషన్ లో ఎక్కువ గా నమోదయ్యే కేసుల వివరాలను అడిగి తెలుసుకొన్నారు. అదేవిధంగా పోలీసు స్టేషన్ పరిసరాలను సందర్శించి పోలీసుస్టేషన్ నిర్వహణ, పోలీస్ స్టేషన్లలో 5S ఇంప్లిమెంటేషన్, ఫంక్షనల్ వర్టీకాల్స్ గురించి కోర్ట్ డ్యూటీ , రిసెప్షన్ , BC / పెట్రోల్ మొబైల్, టెక్ టీమ్స్ పనితీరు గురించి స్టేషన్ లోని సిబ్బంది తో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావలన్నారు. సైబర్ నేరాల విషయంలో ప్రభుత్వం, పోలీస్ వారు చేస్తున్న సూచనలను పాటించాలని, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి అని తెలియజేశారు. శాంతిభద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారం ప్రాధాన్యతగా విధులుండాలని ఆదేశించారు. పోలీసులు అంకితభావంతో విధులను నిర్వర్తించాలన్నారు. నేరాల నియంత్రణకై పోలీస్ పెట్రోలింగ్, విజిబుల్ పోలీసింగ్ లు నిర్వహించాలన్నారు. లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తే సంఘటనలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నేర నియంత్రణలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతి డివిజన్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అందుకు అనుగుణంగా ప్రజలకి వాటి ద్వారా కలిగే ప్రయోజనాలని అవగాహన కల్పించాలన్నారు. స్టేషన్ పరిధిలో జరిగే చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలపై కఠినంగా వ్యవహారించాలని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. భూ విషయాల్లో జోక్యం చేసుకోవద్దని అదేశిస్తూ కోర్ట్ ల ద్వారా సమస్యలని పరిస్కరం చేసుకునే విధంగా ప్రజలకి సూచించాలన్నారు. ఈ కార్యక్రమం లో చిట్యాల సిఐ మల్లేష్ చిట్యాల ఎస్ఐ శ్రవణ్ కుమార్ సెకండ్ ఎస్సై షా ఖాన్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ 10 ఏళ్లలో చెయ్యని అభివృద్ధిని, సీఎం రేవంత్ రెడ్డి 10 నెలలో చేశారు

● ప్రతిపక్షాలపై ఎంపీ డా.కడియం కావ్య ఫైర్ ● బీఆర్ఎస్ నాయకుల ఢిల్లీ పర్యటనలు కల్వకుంట్ల కవిత బెయిల్ కోసం జరిగాయి! ● మా సీఎం ఢిల్లీ పర్యటనలు నిధుల కోసం, ప్రాజెక్టుల కోసం జరిగాయి ● ఈ ఏడాది కాలంలో ఢిల్లీ పర్యటనలతో ఏమేమి సాధించామో మా దగ్గర జాబితా ఉంది ● కేటీఆర్ విలువలు లేని రాజకీయం చేస్తున్నారు ● ఆధారాలు లేకుండనే సీఎం కుటుంబ సభ్యులపై కూడా మాట్లాడుతున్నారు ● ఇష్టరీతిన ఇలాగే కేటీఆర్ మాట్లాడితే భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది



**హనుమకొండ ప్రతినిధి: నవంబర్ 26 (పిసిడబ్ల్యు న్యూస్):** బిఆరెస్ 10 ఏళ్లలో సాధించలేని అంశాలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 10 నెలల పాలనలో చేసి చూపించారని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. మంగళవారం ఢిల్లీలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలు రాష్ట్ర నిధుల కోసం, ప్రాజెక్టుల కోసం జరిగితే, బీఆర్ఎస్ నాయకుల ఢిల్లీ పర్యటనలు కల్వకుంట్ల కవిత బెయిల్ కోసం జరిగాయని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ ఏడాది కాలంలో ఢిల్లీ పర్యటనలతో ఏమేమి సాధించామో మా దగ్గర జాబితా ఉందని అన్నారు. మరి బీఆర్ఎస్ నాయకులు సాధించిన ఘనత ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వరంగల్ ను రెండో రాజ ధానిగా అభివృద్ధి చేస్తున్నారని స్పష్టం చేశారు. వరంగల్ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 4,962 కోట్లు కేటాయించిందని స్పష్టం చేశారు. మామునూర్ ఎయిర్పోర్టు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, ఔటర్ రింగ్ రోడ్డు వంటి అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపిందని అన్నారు. వరంగల్ సిటీ మాస్టర్ ప్లాన్ 2041 ఈ మేరకు జీవో 202 జారీ చేసిందన్నారు. మెగా టెక్స్టైల్ పార్క్ ఏర్పాటవుతుందని పేర్కొన్నారు. మామునూర్ విమానాశ్రయ విస్తరణకు అవసరమైన 253 ఎకరాల భూసేకరణ కోసం 205 కోట్లను విడుదల చేస్తూ.. ప్రభుత్వం జీవో జారీ చేసిందని, వరంగల్ ఎయిర్‌పోర్ట్ పనులు కూడా వేగవంతం అయ్యాయని స్పష్టం చేశారు. ఫెడరల్ స్ఫూర్తితో సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలు చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రానికి సంబంధించిన చాలా అంశాలు కేంద్రంతో ముడిపడి ఉన్నాయనే విషయం తెలియక కేటీఆర్ మాట్లాడుతున్నారని విమర్శించారు. విలువలు లేని రాజకీయం కేటీఆర్ చేస్తున్నారని మండి పడ్డారు. ఆధారాలు లేకుండనే సీఎం కుటుంబ సభ్యులపై కూడా మాట్లా డుతున్నారని, ఇష్టరీతిన కేటీఆర్ మాట్లాడితే భవిష్యత్తులో మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఎంపీ డా. కడియం కావ్య హెచ్చరించారు.

# కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడును కలిసిన సీఎం రేవంత్ రెడ్డి, ఎంపీ డా. కడియం కావ్య



**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర పౌర విమానయన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో నాలుగు కొత్త విమాశ్రాయాల ఏర్పాటుపై మంత్రితో చర్చించారు. ముఖ్యంగా వరంగల్ మామూనూరు విమానాశ్రయం పనులు త్వరితగతిన పూర్తి చేసి విమాన రాకపోకలు ప్రారంభించాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య మంత్రి ని కోరారు. దీనికి మంత్రి వరంగల్ విమానాశ్రయ ఏర్పాటుకు అన్ని విధాలా అనుకూలంగా ఉందని రోడ్డు కనెక్టివిటీ, మౌలిక వసతులు, భూ సేకరణ పూర్తి చేస్తే రెండు ఏళ్లలో విమానాల రాకపోకలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కేంద్ర రామ్మోహన్ నాయుడు తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ నాగరాన్ని రాష్ట్ర రెండవ రాజధానిగా అభివృద్ధి చేసేందుకు ఇటీవలే వరంగల్ పట్టణ సమగ్ర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్, ఓఆర్ఆర్, విమానాశ్రయ ఏర్పాటుకు 4వేల కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు తెలిపారు. వరంగల్ విమానాశ్రయ ఏర్పాటుకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు అన్ని విధాలా సహకారం అందిస్తామని అన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన పౌర విమానయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు రెండు సంవత్సరాలలో విమానాల రాకపోకలు ప్రారంభం అయ్యే విదంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దింతో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎయిర్ పోర్ట్ అథారిటీకి ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా ప్రజా పాలన... ప్రజా విజయోత్సవ వేడుకలు

● ప్రజాస్వామ్యం పదిలంగా ఉంది అంటే సామాన్య ప్రజలే కారణం
● రాజ్యాంగం మనకు కత్తి కంటే పదునైన ఓటు హక్కు కల్పించింది
● రాజ్యాంగం కల్పించిన అవకాశంతోనే నేను మీ నిలబడి మాట్లాడగలుగుతున్నాను
● దేశ సమగ్రతను కాపాడే విధంగా రాజ్యాంగ సవరణలు ఉండాలి
● ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** జనగామ కలెక్టరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం నిర్వహించిన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ రిజ్వన్ బాషా షేక్ తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దేశంలోని అన్ని వర్గాల సమానత్వం కల్పించాలనే లక్ష్యంతో డాక్టర్ బిఆర్. అంబేద్కర్ సారథ్యంలో రచించిన రాజ్యాంగం అమోదించబడి నేటికి 75ఏళ్ళు పూర్తి అయ్యాయని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. అంబేద్కర్ మనకు రాజ్యాంగం ద్వారా కత్తి కంటే పదునైన ఓటు హక్కును కల్పించారాని, దానిని అమ్ముకోకుండా సక్రమంగా ఉపయోగించుకోవాలని అన్నారు. రాజ్యాంగం ప్రజలకు మేలు చేయకపోతే అది రాజ్యాంగం తప్పు కాదు.... దాన్ని అమలు చేస్తున్న పాకులది, అధికారులది మాత్రమే నని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులైనా, అధికారులు అయినా ప్రజలకు జవాబుదారీగా ఉండాలని సూచించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3ద్వారానే తెలంగాణ స్వరాష్ట్ర సాధన సాధ్యం అయిందని అన్నారు. దేశంలో ప్రభుత్వాలు విద్యా రంగానికి సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు పెద్ద పీట వెయ్యాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏడాది కాలం గడవక ముందే 50వేల ఉద్యోగ నియామకాలను చేపట్టిందని అన్నారు. ప్రజా ప్రభుత్వాన్ని కాపాడుకుందాం.... ప్రజా పాలనను కొనసాగించుకుందామని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, జిల్లా అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రామడుగు ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా జగన్ ఎన్నిక



**రామడుగు నవంబర్ 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడు గు మండల కేంద్రంలోని కరీంనగర్ జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అనిల్ ఆదేశాల మేరకు రామడుగు మండల ఇన్చార్జి కొత్తూరి రాజయ్య ఆధ్వర్యంలో సోమవారం రోజున ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా జగన్ ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడుగా జగన్ ఉపాధ్యక్షుడిగా జయంత్ ఆరేపల్లి అనిల్ సూరజ్ ప్రధాన కార్యదర్శిగా అశోక్ కార్యదర్శులుగా రాజయ్య సాగర్ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం బలోపేతానికి కృషి చేస్తామని నూతన సంఘం సభ్యులు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు జెట్టు పల్లి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వ విజయాలను చాటి చెప్పేందుకే విజయోత్సవాల నిర్వహణ

● ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూ గ్యారెంటీ పథకాల అమలు ● 120 కోట్లతో మంథని - మంచిర్యాలను కలుపుతూ గోదావరి పై బ్రిడ్జ్ నిర్మాణం ● తరుగు లేకుండా పూర్తి స్థాయి ధాన్యం మద్దతు ధరపై కొనుగోలు ● నైపుణ్య కేంద్రం ద్వారా యువకులకు శిక్షణ అందించి బహుళ జాతి కంపెనీలో ఉపాధి ● 150 కుటీర పరిశ్రమలతో మహిళలకు ప్రత్యేక ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు



**మంథని, నవంబర్- 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం గత సంవత్సర కాలంలో సాధించిన విజయాలను చాటి చెప్పే దిశగా విజయోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామనిరాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మాత్యులు డి.శ్రీధర్ బాబు మంథని శివ కిరణ్ గార్డెన్స్ లో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ప్రజా పాలన విజయోత్సవ ప్రారంభానికి ముందు ఐ.సి.డి.ఎస్ ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం, విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ష్యూలను మంత్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ గత సంవత్సరం డిసెంబర్ 7న ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిన 48 గంటల లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని అన్నారు. గడిచిన సంవత్సర కాలంలో మహిళలు రూపాయ ఖర్చు పెట్టకుండా బస్సులలో ఉచితంగా ప్రయాణిస్తున్నందుకు విజయోత్సవాలు జరుపుతున్నామని మంత్రి తెలిపారు.పేదలకు ఇచ్చిన మాట ప్రకారం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల కే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల వరకు కార్పొరేట్ ఆసుపత్రులో ఉచిత వైద్యం వంటి పథకాలను అమలు చేస్తున్నందుకు విజయోత్సవాలు జరుపుతున్నామని మంత్రి తెలిపారు. నీడ లేని నిరుపేదలకు ఇళ్ల అందించే ఇందిరమ్మ పథకం ప్రారంభమవుతుందని, మొదటి విడతలో భూమి ఉండి, ఇండ్లు లేని వారిని ఎంపిక చేసి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తామని అన్నారు. భవిష్యత్తులో అనువైన భూమిని ఎంపిక చేసి పేదలకు ఇండ్లు నేర్పిస్తామని మంత్రి తెలిపారు. మంథని పట్టణంలో అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలను నరేగా ద్వారా నిర్మాణం చేస్తామని అన్నారు. అనంతరం అంతడుపుల నాగరాజు సారథ్యంలోని కళా బృందం ప్రదర్శించిన కార్యక్రమాలు వీక్షకులను ఆకర్షించాయి.మంథని మున్సిపల్ చైర్ పర్సన్ రమాదేవి, వైస్ చైర్మన్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.